ఆదివారం
ప్రజాశక్తి
అక్టోబర్ 10, 2004



జలనిధుల జాడలు

హ్యాపీ బర్త్‌డే

వి. చారు దరహాస్
1సం॥, 10.10.2003
తేజోవతి-చంద్రశేఖర్ నాయుడు
శాంతీపురం-చిత్తూరు

(10-10-2004 నుంచి 16-10-2004 వరకు)

బి.ఎస్. దినకర్
1సం॥, 10.10.2003
అరుణ-శబాకర్
బిజినపల్లి-మ॥నగర్

ఆకాశ్
అక్టోబర్-10
జయలక్ష్మి-మీరావలి
నిడమలూరు-ప్రకాశం

ఎం.విజయ్ కృష్ణ
1సం॥, 11.10.2003
జ్యోతి-విజయ్ భాస్కర రెడ్డి
ఖమ్మం

ఎన్.సందీప్
2సం॥, 11.10.2002
కవిత-గణేష్

చాందిని
6సం॥, 12.10.1998
కళావతి-సత్యనారాయణ
మధిర-ఖమ్మం

జి.సాయితేజ
4సం॥, 12.10.2000
సునీత-జయచందర్
శంకర్‌పల్లి-రంగారెడ్డి

వెంకట రవీంద్రనాథ్ ఠాగూర్
1సం॥, 12.10.2003
సరళ-అనంత్‌కుమార్
ఉండవల్లి-గుంటూరు

ఐశ్వర్య
3సం॥, 12.10.2001
సరళ-అనంత్‌కుమార్
ఉండవల్లి-గుంటూరు

జె.ఇందు
1సం॥, 13.10.2003
సరిత-లెనిన్
పజ్జూరు-నల్లగొండ

రమేష్‌బాబు-రాజేష్‌బాబు
అక్టోబర్-14
కిరణ్‌కుమారి-ప్రభాకరరావు
ఆత్మకూరు-గుంటూరు

ఎస్. తరుణ్ ప్రమోద్
అక్టోబర్-14
నాగవేణి-జగన్నాథరావు
బి.హెచ్.పి.వి. కాలనీ-విశాఖ

భావన
13.10.2002
లక్ష్మీదమయంతి-శివ శ్రీనివాసరావు
కృష్ణలంక-విజయవాడ

షేక్ నాజ్నీన్ భాను
4సం॥, 14.10.2000
మున్నీ-చాంద్
మొగల్రాజపురం-విజయవాడ

కె.అయ్యప్పరెడ్డి(చింటు)
అక్టోబర్-10
జ్యోతి-శ్రీనివాస్ రెడ్డి
రాయిపాడ్-నల్లగొండ

కట్ట రమ్యశ్రీ
8సం॥, 14.10.1996
పద్మావతి-అంజయ్య
బోయిగూడా-హైదరాబాద్

లింగం హృతిక్(నాని)
1సం॥, 15.10.2003
భాగ్యలక్ష్మి-సురేష్
రావిరాల-రంగారెడ్డి

ఎన్.సాయిలిఖిత
5సం॥, 16.10.1999
లక్ష్మి-మధు
నల్లకుంట-హైదరాబాద్

బి.భవ్యశ్రీ
అనంతలక్ష్మి-రాంబాబు
ఈతకోట-తూ॥గో

మనోహర్
అనంతలక్ష్మి-రాంబాబు
ఈతకోట-తూ॥గో

పి.దేవిశ్రీ
ప్రశాంతి-శ్రీనివాస్
రాంనగర్-హైదరాబాద్

ఎన్.మేఘన
8సం॥,అక్టోబర్.1996
కాంచన-సోమయ్య
కవాడిగూడ-హైదరాబాద్

హారిక
1సం॥, అక్టోబర్-2003
రాధ-శ్రీనివాస్
సరూర్‌నగర్-హైదరాబాద్

బాబా ఇర్షద్
2సం॥, అక్టోబర్-2002
కరిష్మాబేగం-మహబూబ్‌బాషా
వీరపునాయునిపల్లె-కడప

స్వాతిప్రియ
10సం॥, అక్టోబర్-1994
రేఖారాణి-సత్యనారాయణ
పైడిపర్రు-ప॥గో

మానుకొండ రాజేష్
2సం॥, అక్టోబర్-2002
సౌజన్య-సురేంద్రనాథ్

లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం



బుష్ ఓటమికి ఎదురుచూస్తున్నాం

26వ తేదీ సంచికలో కవర్‌స్టోరీ ఆసాంతం చదివాం. యావత్ప్రపంచం కోరుకుంటున్నది త్వరలో సాకారం కాబోతుందనే విషయం ఒకింత మనసులను వేగిరపరుస్తున్నది. కవర్‌పై ప్రధాన అభ్యర్థుల బొమ్మల్లో కెర్రీ ఆనందంగా, బుష్ ఓటమినూహించుకుని ఆవేదనగా ఉన్నట్లు చూపడం బాగుంది. కవర్ డిజైన్ బాగుంది.

– పగడాల వెంకటయ్య, పరకాల, వరంగల్ జిల్లా

ఆశ్చర్యకరం !

ఉగ్రరాజ్య ఎన్నికల గురించి చాలా విషయాలు తెలుసుకున్నాం. ప్రపంచంలో పేరొందిన దేశం అమెరికాలో ఎన్నికలు ఎలా ఉన్నాయో వివరించడం బాగుంది. మన దేశంతో సరితూగదు అని నా అభిప్రాయం. పేదలకు, నల్లజాతివారికి ఓటుహక్కు లేదనడం ఆశ్చర్యకరం. 'ఔరా'లో వారంవారం మాకు తెలియని విషయాలు తెలుసుకుంటున్నాం. 'భక్తి-పరమభక్తి', 'ఏక్ రుపయ్యాతో ఏదైనా సాధ్యమే' బాగున్నాయి.

– దుబ్బచర్ల భాస్కర్, శంషాబాద్.

అతిపెద్దప్రజాస్వామ్యం!!

పదకొండుమంది పోటీపడుతున్న ఉగ్రరాజ్య ఎన్నికలు గురించి, వాటి తీరు, బుష్-కెర్రీల మధ్య పోటీ, ఎలక్టోరల్ కాలేజీ గూర్చి తెలుసుకున్నాం. అమెరికాలో కూడా పేదల సంఖ్య పెరుగుతున్నదని చదివి విచారపడినాము. ఆరోగ్యం పేజీలో జబ్బులు రాకుండా చర్మాన్ని రక్షించుకునేందుకు జాగ్రత్తలు చదివి మా పాఠశాల విద్యార్థులకు తెలియజేశాం. కళాసాహితి పేజీలో భానుమతిగారి గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాం.

– కామిడి సతీష్ రెడ్డి, జడలపేట, వరంగల్ జిల్లా

సద్విమర్శ

ప్రపంచప్రజలందరిచే ఛీత్కారాలు పొందిన బుష్ ఇంటికెళ్ళేరోజు నవంబర్ 2 రాబోతున్నందుకు ఆనందంగా ఉంది. అఫ్ఘనిస్తాన్‌ని సర్వనాశనం చేసి, ఇరాక్‌ను కొల్లగొట్టి యుద్ధోన్మాది అనే బిరుదు పొందిన బుష్ అధ్యక్షుడవికి అర్హుడు కాదు. అమెరికాలో బీదలశాతం పెరుగుతోందని చదివి ఆశ్చర్యపోయాను. ప్రపంచమంతా బుష్‌కి వ్యతిరేకంగా ప్రచారం చేయడం గమనించదగ్గది.

– ఎం డి ముస్తఖీమ్, కొల్లాపూర్, మహబూబ్‌నగర్‌జిల్లా.

కవర్ స్టోరీ హైలైట్

ఉగ్రరాజ్య ఎన్నికలు! ఈ సంచికకే హైలైట్! ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే అమెరికాకు నవంబర్ 2న ఎన్నికలు. అసలు ఉగ్రవాదులంటూ ఎక్కడో లేరు. అమెరికాలోనే వున్నారన్న సంగతి అందరికీ తెలిసిందే! అందుకే అమెరికా ప్రజానీకం యుద్ధం వద్దు, బుష్షూ వద్దూ అంటున్నారు.

– సిరిపురపు రామకోటేశ్వరరావు, ఎనికేపాడు, కృష్ణాజిల్లా

బహుకళామతి

భానుమతిగారు తెలుగు సినీజగత్తున సరికొత్త ఒరవడిని సృష్టించిన నటి. నటిగా, గాయనిగా, దర్శకురాలిగా, సంగీతదర్శకురాలిగా, ఎన్నో పాత్రలలో జీవించింది. ఆ పాత్రలకే జీవంపోసింది. కళాసాహితిలో బాగా రాశారు.

– మేడూరి సత్యనారాయణ, హైదరాబాద్.

రియల్‌స్టోరీ స్ఫూర్తికరం

నల్లగొండ పోరాటయోధుడు 'బక్కుల' గురించి చాలా స్ఫూర్తిదాయకంగా రాశారు. చాలా ధైర్యసాహసాలతో నైజాం, రజాకార్ల దౌర్జన్యాలను ఎదుర్కొని, అంచెలంచెలుగా ఎదిగి, సుందరయ్యగారికి కొరియరుగా పనిచేసిన త్యాగశీలి. కరువుతో అల్లాడుతున్న తన ఊరికోసం చెరువు నిర్మాణంకై పట్టువదలని కృషి చేశాడు. ఇంతా చేసిన బక్కుల నిరుపేదగా, పూరిగుడిశెలో దీపం బుడ్డీ వెలుగులో ఉంటున్నాడంటే చాలా బాధేసింది. తెలంగాణా స్వతంత్రపోరాట కమిటీవారు చొరవ తీసుకుని నిరుపేదయిన బక్కులగారికి చేయూతనివ్వాలి.

– తీగల వెంకటేష్, అడ్డగుట్ట, సికిందరాబాద్.

కా॥బక్కులగారికి సహాయం చేస్తా

రియల్‌స్టోరీలో కా॥ బక్కులగారి గురించి చదివాను. అంతటి త్యాగశీలి బయటి ప్రపంచం గురించి తెలుసుకోవడం కోసం అడిగిన టీవీని పంపిస్తాను. డిడి ద్వారా డబ్బు పంపమంటారా...టీవీని కొని పంపమంటారా? తెలియజేయండి.

– స్ఫూర్తి, రచయిత. (ఫోన్‌ద్వారా ప్రజాశక్తి నల్గొండ కార్యాలయానికి చెప్పారు)

క...రోడ్ పతి

ప్రేక్షకుల వినోదం మాటున ఎంతో వ్యాపారం ఉందన్న సంగతి 19వ తేదీ సంచిక కవర్‌స్టోరీ "కౌన్ బనేగా...క...రోడ్ పతి" ద్వారా తెలిసింది. ఇది ఒక క్లాసికల్ జూదం. డబ్బుపై వ్యామోహాన్ని పెంచే మనీ గేమ్‌ల గురించి పంజాబ్ యూనివర్సిటీకి చెందిన డా॥సత్యపాల్ గౌతమ్ వ్యాఖ్యానం చాలా కరెక్టు. టూరిస్టుగైడ్, రియల్‌స్టోరీ శీర్షికలు బాగున్నాయి.

– డి.వీరేష్, గుమ్మడిదొడ్డి, ఖమ్మంజిల్లా.

మనలో మాట

చాల్లే... బడాయి!

చెడ్డవాడనే పేరు –

అతి సులభంగా తెచ్చుకోవచ్చు!

మంచివాడనే బిరుదుకి మాత్రం –

పలు కష్టాలు పడవలసి వస్తుంది!

కొండమీంచి బండరాయిని నేలమీదికి సునాయాసంగా దొర్లించి చేతులు దులుపుకోవచ్చు!

చెడ్డవాడనే పేరు–

ఈ ఫీటు మాదిరే వుంటుంది!

ఇందుకోసం ప్రత్యేకించి మర్డర్లూ అత్యాచారాలే చేయక్కర్లేదు. దొంగతనాలూ, దోపిడీలకు పథకాలు తయారు చేయక్కర్లేదు!

ఏవండీ అని పిలవదగ్గ మనిషిని–

ఏరా అని పలకరిస్తే చాలు! సరిపోతుంది!

అతని నోరు మంచిది కాదంటారు. మంచీ మర్యాదా తెలీని మనిషంటారు. దుష్టుడంటారు. దుష్టుడికి దూరంగా వుండటమే మంచిదని పద్యాలు చదువుతారు!

మంచివాడనే బిరుదు మాత్రం –

అంత సులువుగా దొరకదు–

నేలమీదున్న బండరాయిని కొండమీద కెక్కించడం ఎంత కష్టమో – ఈ తంతుకూడా అంతే!

ఆకలి అన్నవాడికి అన్నం పెడితే – రేపు ఇదే వేళకి వస్తానని వార్నింగిస్తాడు. అట్లాగే రమ్మని చెబితే – బంధుమిత్రులను కూడా తీసుకొస్తానని బెదిరిస్తాడు!

అమ్మో నా వల్ల కాదంటె – ఓసింతేనా అని ఎద్దేవా చేస్తాడు. అంచేత మంచితనం పోషించడంలో ఏ మాత్రం అలిసిపోయినా – అంత మంచివాడూ 'అతిచెడ్డ' మనిషిగా ముద్ర వేయించుకుంటాడు!

ఏతావాతా–

అతను మోసుకెళ్ళే బండరాయి కొండెక్కదు. అంతబరువు మోయలేని కారణంగా మధ్యలోనే నేలపాలవుతుంది. చాల్లే బడాయి అనే విమర్శ వినపడుతుంది!

బండరాయిని కొండకి చేర్చే పనిలో బతికినంత కాలం కష్టపడి మంచివాడనే కీర్తి సంపాయిస్తారో... కొండమీంచి బండరాయిని నేలమీదికి సునాయాసంగా దొర్లించి సుఖపడి పోతారో – తమ చిత్తం!

❖

ఈ సంచికలో . . .

ఓరా! . . .	3
కార్టూన్ కదంబం... . . .	4
కవర్ స్టోరీ . . .	5
జీవనశైలి . . .	10
బాలల కథ . . .	11
బాలనేస్తాలు . . .	12
ఇంతిసంగతులు . . .	15
నువ్వట్టి . . .	16
ఆరోగ్యం . . .	18
పుస్తక పరిచయం . . .	20
న్యాయసలహాలు . . .	24

ఇంకా...



గణపతిబప్పా మోరియా

కథ ... 8, 9



సజీవ సమాధులు

రియల్‌స్టోరీ ... 14

అపురూపం ఆ మ్యూజియం

టూరిస్ట్‌గైడ్ . . . 21

సైన్స్ సాహిత్యమే నా లక్ష్యం

కళాసాహితి . . . 22, 23

ఓరీ!

"టెపుంల్ బెల్స్...టెంపుల్ బెల్స్"



"జింగిల్‌బెల్స్...జింగిల్‌బెల్స్ రింగింగ్" అనే రైమ్‌ని కాన్వెంట్‌పిల్లలు తెగ అరగదీశారు. మన మహారాష్ట్ర ఎన్నికల సీను మరో కొత్త రైమ్‌ను అందిస్తోంది. అదే "టెంపుల్ బెల్స్" అనే ఎన్నికల పాట. ఓటరు దేవుళ్ళు కరుణించేలా చేయమని గుళ్ళో దేవుళ్ళ కాళ్ళావేళ్ళా వేడుకోళ్ళకి ఈ టెంపుల్‌బెల్స్ అనగా గుడిగంటలు రిథమ్ అందిస్తున్నాయి. మహారాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సుశీల్‌కుమార్ షిండే "ఏడుకొండలవాడా వేంకటేశ్వరా గోవిందా...గోవిందా" అంటున్నారు. శివసేన నాయకాగ్రేసురుడు బాల్‌థాకరే తనయుడు ఉద్ధవ్ థాకరే "జెజురీ కొండలలో నెలకొన్న ఖండోబా దేవా" అని భక్తిరసం ఒలికిస్తున్నారు. వీరు తండ్రిగారిలా "అమ్మా...జననీ...తుల్జాభవానీ..." అనడానికి బదులు ఖండోబా దేవదేవుణ్ణి నమ్ముకున్నాడు. వారి కరుణాకటాక్షవీక్షణంబులు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే. మొత్తమ్మీద అటు మహారాష్ట్ర కాంగీయులు తిరుపతి, లివింగ్ 'గాడ్' సత్యసాయి పుటపర్తిలకు ట్రిప్పుల ఏర్పాట్లు చూస్తున్నారు. బీజేపీవారు షిర్డీ సాయిబాబా క్షేత్రానికి ప్రయాణ సన్నాహాలు గావిస్తున్నారు. అసలు దేవుళ్ళు ఎవరికి అధికారం కటాక్షించెదరో చూద్దాం!

"తోకలు కత్తిరించబడును"

తమిళనాట మాజీరాజకీయులైన సినీస్టార్ల పట్ల నెంబర్ వన్, ది కర్కశ సెన్సారు రక్కసుడిలా పిఎంకె నేత రాందాస్ హడలు పుట్టిస్తున్నారు. కటవుట్ దేవుళ్ళుగా వెలుగొందిన రజనీకాంత్ వంతు అయిపోయింది. ఇప్పుడు మరో కటవుట్ వీరుడు విజయకాంత్ వంతొచ్చింది. "వాళ్ళెట్లాన్న పోనీయ్...నా చావుకొచ్చిందే మురుగా" అని గొల్లుమంటున్నాడు ఈ స్టార్ల సరికొత్త ప్రొడ్యూసరయిన వి ఎ దొరై. తన నూతన సినిమా "గజేంద్రన్" కి మోక్షం ప్రసాదించమని వేడుకుంటున్నాడు. "నానుదా... మిమ్మల్ని సామాజికత్తిళ్ న్యాయం గోసం నిండా పోరాదుతురని పొగిడినానప్పా" అని ఎంతగా బతిమలాడినా వీల్లేదు పొమ్మన్నాడు రాందాసు. సినిమా టైటిల్సులో ఇంగ్లీమనస్సలొప్పుకోలేదు ఆ సారువాడు!

మేల్కొన్నారు... కానీ....!!

ఈ "కానీ..."అనే పదం ఎంత వరప్రదాయినియో కదా! మేల్కొన్నారు కానీ...ఇంకా కళ్ళు తెరవలేదు. కళ్ళు తెరిచారు కానీ...తన చూపు ఇంకా ముక్కు కొనచివరలు దాటలేదు....ఇలా ఒక్కో అంచెకు ఓ పంచవర్ష ప్రణాళికా సమయం తీసుకోవడం మన పాలకుల ఆనవాయితీ. ఒక ప్రధాని అవినీతి ప్రపంచవ్యాపితం అన్నారు. ఇంకో ప్రధాని అవినీతిని స్ట్రీట్‌లైట్ స్థంభానికి ఉరితీసేస్తానన్నారు. మరో ప్రధాని అవినీతి అంతం మా పార్టీ పంతం అనేశారు. ఇప్పటి ప్రధాని అవినీతి నిరోధక శాఖ, సిబిఐ సంయుక్త నిర్వహణలో జరిగిన కాన్ఫరెన్సుని ప్రారంభిస్తూ... "ఆర్థికనేరాలూ-రాజకీయాలకూ, సంఘవిచ్ఛిన్న-తీవ్రవాద సంస్థలకు మధ్య ఓ గట్టి బంధం ముదిరిపోయి పాకాన పడింది. అవి చెరొక భుజంపైన కూర్చున్నాయి" అన్నార్ట. పోనీలేండి...బెటర్ లేట్ దేన్ నెవ్వర్! అని ఇంగ్లీషులో "గుడ్డిలో మెల్ల" లాంటి సామెత.



కార్టూన్ కదంబం


వైఎస్ కన్నా బాబు బెటర్
–టిఆర్ఎస్


ఉచిత విద్యుత్
వైఎస్ గారు మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేసొస్తున్నారు


ఎక్కువ మాట్లాడితే ఖబడ్దార్
జూనియర్ డాక్టర్లు
మీడియా
మీడియాపై విరుచుకుపడ్డ జూనియర్ డాక్టర్లు
నారు

జలనిధుల జాడలు

బోరెడ్డి అయోధ్యరెడ్డి



సకల చరాచర ప్రాణికోటికి ఆధారం పంచభూతాలు. పంచభూతాలైన నేల, నీరు, గాలి, అగ్ని, ఆకాశం మనిషికే కాదు, ప్రాణమున్నా లేకున్నా ప్రతీ వస్తువుకు మూలాలు. వీటిలో ఒకటి నీరు. నీరు పుష్కలంగా దొరికిన కాలంలో విలువ అంతగా తెలిసిరాలేదు. నీటికోసం పడుతున్న ఆరాటాలు, పోరాటాలు ప్రత్యక్షంగా చూస్తున్న ప్రస్తుత తరుణంలో దాని ప్రాధాన్యత తెలియని వారెవరూ లేరు. 'రాజ్యాల కోసం ప్రారంభమైన యుద్ధాలు, నూనె (చమురు) కోసం, తదనంతర కాలంలో నీటికోసం జరుగుతున్నాయి' అని ఓ రాజనీతి శాస్త్రజ్ఞుడు హెచ్చరించారు.

కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపక వివాదాలు సాగుతూనే ఉన్నాయి. ప్రాచీన కాలం నుండి నీటికి ప్రాధాన్యత ఉంది. నీటి కోసమే భగీరథుడు తపస్సు చేసినట్లు, శివుడు ఏకంగా తన రెండో భార్య అయిన గంగమ్మను తలమీద పెట్టుకున్నట్లు పురాణాలు చెప్తున్నాయి. అప్పిచ్చువాడు వైద్యుడు, నిరంతరం పారే సెలయేరు, ద్విజుడు లేని ఊళ్లలో ఉండనే కూడదని సుమతీ శతకకారుడు చెప్పాడు. ప్రాచీన నాగరికతలన్నీ నదీ లోయల్లోనే నడక నేర్చినట్లు చరిత్ర చెప్తున్నది. ఇలా నీటికి ఉన్న ప్రాధాన్యత గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. వ్యవసాయం, దైనందిన అవసరాలు, పరిశ్రమలు సాగడానికి నీరు ఎంతో అవసరం.

మన దేశంలో నీటి వినియోగం

మన దేశం ప్రధానంగా వ్యవసాయిక దేశం. ఇప్పటికీ 67 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లోనే జీవిస్తున్నారు. మన దేశంలో 69 శాతం నీటిని వ్యవసాయ అవసరాలకే వినియోగిస్తున్నారు. పరిశ్రమలకు 23 శాతం నీటిని వినియోగిస్తున్నారు. గృహోపయోగాలకు మాత్రం 8 శాతం వినియోగిస్తున్నారు. ఆసక్తి కలిగించే విషయమేమిటంటే యూరప్, ఉత్తర అమెరికా దేశాల్లో వ్యవసాయం, పరిశ్రమలకు జరిగే నీటి వినియోగం కంటే గృహావసరాల వినియోగం ఎక్కువ. శరీరానికి కావాల్సిన దానితో పాటు దైనందిన అవసరాలకూ కలిపి గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నవారు 91 లీటర్లు, పట్టణవాసులు 136 లీటర్లు మన రాష్ట్రంలో సగటున వాడుతున్నట్లు అంచనా.

అన్నదాత అగచాట్లకు అంతమెక్కడ?

'బోర్లు వేయడానికి చేసిన అప్పులతో రైతు ఆత్మహత్య', 'పంట ఎండిన రైతు గుండె పగిలింది', 'అప్పుల బాధ తాళలేక కుటుంబంతో సహా రైతు ఆత్మహత్య' అనే వార్తలు లేకుండా దినపత్రికలు కనిపించడం లేదు. ఆత్మహత్య

చేసుకున్న వంద రైతు కుటుంబాల్లో 94 మంది అప్పు చేసి బోర్లు వేసిన రైతులేనని రాష్ట్ర ప్రభుత్వ లెక్కలు చెప్తున్నాయి. భూమి పొరల్లో వున్న నీటిని సాధించడానికి భగీరథులను మించి పోరాటం చేస్తున్నా ఓడిపోతున్నారు. భూమి లోపలి పొరల్లో ఉన్న నీటిని సాధించడానికి భగీరథులను మించి పోరాటం చేస్తున్నా ఓడిపోతున్నారు. భూమి లోపలి పొరల్లో నీరు ఎలా ఆవరించి ఉంది? భూమి లోపలి నీరు ప్రవహిస్తుందా లేక నిల్వ ఉంటుందా? భూమి లోపలికి నీరెలా వస్తుంది? ఆ నీటిని వెలికి తీయడానికి రైతులు అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? భూపొరల్లో నీటి ఉనికి కనుక్కోవడానికి శాస్త్రీయ పద్ధతులు ఏమిటి? అమల్లో ఉన్న పద్ధతుల్లో ఎక్కువ మెరుగైన పద్ధతులపై చాలామందికి కనీస అవగాహన లేదు. భూస్వామ్య రైతులూ అందుబాటులో వున్న పురాతన పద్ధతుల్లోనే నీటికోసం అన్వేషిస్తున్నారు.

మన రాష్ట్ర భౌగోళిక పరిస్థితులు

ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణం 2,75,068 చదరపు కిలోమీటర్లు. భౌగోళికంగా మన రాష్ట్రం దేశంలో ఐదో స్థానంలో ఉంది. జనాభాలోనూ ఐదో స్థానంలోనే ఉంది. సాధారణ వర్షపాతం 896 మిల్లీ మీటర్లు. మన రాష్ట్రంలో 67 శాతం వర్షాలు నైరుతి రుతుపవనాల వల్ల కురుస్తున్నాయి. ప్రాంతాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంది. ఉత్తర, ఈశాన్య ప్రాంతంలో 1113 మిల్లీమీటర్లు ఉండగా దక్షిణ, నైరుతి ప్రాంతంలో 561 మిల్లీమీటర్ల వర్షపాతమే కురుస్తోంది. కోస్తాంధ్ర జిల్లాల్లో 52 వర్షపు రోజులుండగా తెలంగాణ, రాయలసీమ జిల్లాల్లో 41 వర్షపు రోజులున్నాయి. మూడు ప్రధాన నదులు 1,97,728 చదరపు కిలోమీటర్ల మేర పరీవాహక ప్రాంతముంది. ఇది రాష్ట్ర విస్తీర్ణంలో 71.88 శాతం.

రాష్ట్రంలో వివిధ రకాల నేలలున్నాయి. ఎర్ర చెల్కలు, మిశ్రమ నేలలు, ఎర్రమట్టి నేలలు, నల్లరేగడి నేలలు, ఒండ్రు నేలలు ప్రధానంగా ఉన్నాయి. రాష్ట్ర విస్తీర్ణంలో22.6 శాతం అడవులు ఆక్రమించి ఉన్నాయి. మొత్తం విస్తీర్ణంలో 40.9 శాతం సాగు యోగ్యమైన భూమి ఉంది. సాగవుతున్న భూమిలో 45 శాతం ఉపరితల, భూగర్భ నీటితో సాగవుతుంది. మిగిలిన 55 శాతం భూమి వర్షాధారమే. నీటి వసతి వున్న భూమిలో 43 శాతం భూగర్భ నీటితోనే సాగు అవుతున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెప్తున్నాయి. భూగర్భ జలాన్ని బావులు, బోర్లు, గొట్టపు బావుల ద్వారా వెలికి

తీస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు వేస్తున్న వాటిలో 80 శాతం నీరు రానివి ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలే చెప్తున్నాయి. కేవలం 20 శాతం బోర్లలో నీరు వచ్చినట్లు ఆ లెక్కలు నిర్ధారిస్తున్నాయి. నీటి జాడలు కనుక్కునేది భూగర్భ జల శాస్త్రం (Hydrogeology)

నేలమ్మ... నేలమ్మా... నీకెన్ని రూపాలో...

భూగర్భజలశాస్త్రం ప్రకారం రాష్ట్రంలోని ఉపరితల నేలలను మూడు రకాలుగా గుర్తించారు. ఏకీకృత శిలలను ఇముడ్చుకున్న పురాతన పొరలు రాష్ట్రంలో 84 శాతం ఉన్నట్లు గుర్తించారు. చిన్న శిలలు, సెడిమెంటరీ శిలలు రాజమండ్రి ప్రాంతంలో ఉన్నాయి. ఒండ్రును ఇముడ్చుకున్న నదీ పరివాహ ప్రాంత నేలలు మధ్యయుగం నాడు ఏర్పడినవి రాష్ట్రంలో ఉన్నాయి. మూడు దశాబ్దాల క్రితం వరకు నీటివాడకం కన్నా వర్షపు నీరు భూమిలోకి ఎక్కువగా రీఛార్జీ అయ్యేది. ఏడాదిలో ఆరు నెలలు ఉపరితలంలో పారే నీటితోనే పంటలు పండేవి. మిగిలిన ఆరు నెలలు మోటబావుల (ఓపెన్‌వెల్స్) నుండి నీరు తోడటం ద్వారా పంటలు పండించేవారు. మోటబావుల లోతు 5 నుండి 15 మీటర్లకు మించకుండా ఉండేది. భూగర్భ లోతుల్లోని పొరలతో సంబంధం లేకుండా పై మొరం పొరల్లోని నీటితోనే బావులు నిండుగా ఉండేవి. నీటి వినియోగం అపరిమితంగా పెరగడం, వర్షపు నీటివేగాన్ని (రన్ ఆఫ్) నియంత్రించలేక రీఛార్జీ తగ్గిపోవడం, వర్షపాతం తగ్గిపోవడం, భూగర్భ జలాలను పరిరక్షించడంలో ప్రభుత్వాల ఉదాసీనత వంటి కారణాలతో భూగర్భజలమట్టం ప్రమాదకరంగా పడిపోతూనే ఉంది. ఈ పరిస్థితుల్లో తాగు, సాగు అవసరాల కోసం నీటి అన్వేషణ కొనసాగుతూనే ఉంది.

కఠిన శిలలు (Hard Rocks)

భూమి పరివర్తనలోనే ఏర్పడిన కఠిన శిలల్లో ప్రాథమిక పొరలున్నాయి. అనంతరకాలంలో పరివర్తనం చెందిన ద్వితీయ పొరలున్నాయని గుర్తించారు. భూమి లోపలి పొరల్లోని వివిధ ఆధారాల ద్వారా నీరు ప్రవహిస్తున్నట్లు కనుగొన్నారు. నీటి పరిమాణాన్ని బట్టి భూగర్భ నీటి ప్రవాహ వేగం ఆధారపడి ఉంటుంది. మొరం దాటిన తర్వాత శిలలున్నట్లు నిర్ధారణ జరిగింది. కఠిన శిలల్లోని ప్రాథమిక పొరల్లోకంటే ద్వితీయ పొరల్లోని పగుళ్ళు (Fractures), అతుకులు (joints), షెర్‌జోన్స్ (Sher Zones), ఫాల్ట్స్ (Faults)లలో నీరుండే అవకాశమున్నట్లు గుర్తించారు. కఠిన శిలల్లో భూఉపరితల నుండి 100 నుండి 200 మీటర్ల లోతులో నీరున్నట్లు గుర్తించారు. భూమి లోపలి పగుళ్ళలో నీరు ఆవరించి ఉన్నట్లు భూగర్భ జలశాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఈ నీటి పరిమాణం వివిధ ప్రాంతాల్లో వివిధరకాలుగా ఉందని తేల్చారు. భూమి లోపలి పగుళ్ళలోని ఆక్విఫైర్స్‌లలో నీరు ఎక్కువగా ఆవరించి ఉన్నట్లు తేల్చారు.



మృదు శిలలు

మధ్య-నవీన యుగంలో ఏర్పడిన ఇసుకరాయి, భూలోపలి పొరల్లో ఏర్పడిన పరిణామాలతో మెత్తబడినవి మృదుశిలలు. గోదావరి తీర జిల్లాలైన ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి వాయువ్య, ఆగ్నేయ దిశల్లో వ్యాపించి ఉంది. రాజమండ్రి ఇసుకరాయి తరహాలోనే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ, శ్రీకాకుళం జిల్లాలోనూ ఉన్నాయి. ఈ ప్రాంతంలో 300 మీటర్ల వరకు నీటి లభ్యత ఉన్నట్లు భూగర్భ జలశాస్త్రవేత్తలు నిర్ధారించారు.

ఒండ్రుపొరలు

కోస్తా జిల్లాల్లో ఒండ్రు పొరలు ఈ మధ్యకాలంలో ఏర్పడ్డాయి. ఈ పొరలు కోస్తా జిల్లాలతో పాటు శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు వ్యాపించాయి. ఈ ప్రాంతంలో నీరు కొంత తక్కువ లోతుల్లోనే దొరుకుతున్నది.



నీరు కూడా బ్యాంకు ఎక్కౌంటే!!

ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంటు, ఉస్మానియా యూనివర్సిటీ.

రోజురోజుకు ముందుకు దూసుకుపోతున్న సాంకేతిక పరిజ్ఞానం రైతాంగానికి ఉపయోగపడాలి. నీటి కోసం రైతాంగం పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకుని జియాలజిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. జియాలజిస్టు ఎంపికలో రైతులూ జాగ్రత్తగా వ్యవహరించాలి. నీరు కూడా బ్యాంక్ అకౌంట్ లాంటిదని అందరూ గుర్తుంచుకోవాలి. మన ఖాతా నుండి ఎంత ఖర్చు చేస్తే అంత జమ చేస్తేనే బ్యాలెన్స్ ఉన్నట్లు నీటి వనరులు కూడా అలాంటివే. నీటిని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తే భావి తరాలకు నీటి చుక్క దొరకడమూ కష్టమే. భూగర్భ జలాలను పెంచుకునే ప్రక్రియలను ఎవరికివారే అమలు చేయాలి. రైతులకు ఇబ్బందులు కలగనంతవరకు వాల్టా వంటి చట్టాలను కఠినంగా ప్రభుత్వాలు అమలు చేయాల్సిన అవసరముంది.



భూగర్భంలోని నీటిని ఎలా కనుగొంటున్నారు?

భూమి లోపలి పొరల్లో నిక్షిప్తమై ఉన్న జల నిధులను కనుక్కోవడానికి కొన్ని పద్ధతులను ఇప్పటివరకు భూగర్భ జలాన్వేషకులు అవలంభిస్తున్నారు. భూమిలోతు పెరుగుతున్నా కొద్దీ పద్ధతులు పురోగతిని సాధిస్తున్నాయి. అయినా నూరు శాతం ఫలితాలు రావడం లేదు. అనుభవం, నైపుణ్యం, నిబద్ధత కలిగిన వారి అంచనాలు పూర్తిగా మారిన దాఖలాల్లేవని మాత్రం జియాలజీ ప్రొఫెసర్లు ఖచ్చితంగా వాదిస్తున్నారు.

ఉపగ్రహాల నుండి విద్యుదయస్కాంత కిరణాలను భూమిలోకి పంపుతారు. కిరణాలు పడిన తర్వాత వచ్చే ప్రతిబింబ తరంగాలను ఫొటోలు తీస్తారు. భూమిలోపల ఉండే రాయి, గ్రానైట్లు, చెట్ల అవశేషాలు, ఇతర ఖనిజాలు, నీరు వంటి వాటికి ఒక్కొక్క రంగును ముందే నిర్దేశించడం వల్ల ఫొటోలో నీరుండే అవకాశాలున్న ప్రాంతాలను గుర్తిస్తారు. నీటితో పాటు వివిధ లవణాలున్న 'కలర్స్ కాంపోజిట్ మ్యాప్స్' తయారు చేస్తారు. వీటి ఆధారంగానే నీరు, మైన్స్, ఇతర ఖనిజాల ఉనికిని గుర్తిస్తున్నారు. భూమి అంతా సర్వే చేయకుండానే నీరున్న ప్రాంతాన్ని ఈ మ్యాప్‌ల ద్వారా గుర్తిస్తారు. నిర్దిష్ట ప్రదేశంలోని నీటి జాడలను గుర్తించడానికి రెండు విధానాలను అవలంభిస్తున్నారు.

హైడ్రో జియాలజికల్ సర్వే

నిర్దిష్ట ప్రదేశంలోని పరిసరాలను పరిశీలించి ఆ ప్రాంతంలో నీరున్నదా లేదా అనే విషయంలో ఒక నిర్ధారణకు వస్తారు. ఈ పద్ధతి ప్రకారం నీరుండే అవకాశం లేదని భావిస్తే ఇంకా ముందుకు పోవాల్సిన అవసరముండదు. అయితే ఈ పద్ధతిలో నైపుణ్యంతో పాటు అనుభవం కూడా కీలక పాత్ర పోషిస్తుంది.

జియో ఫిజికల్ సర్వే

భూమి లోపలి పరిస్థితులను అధ్యయనం చేయడానికి ఈ పద్ధతిని అనుసరిస్తున్నారు. ఈ పద్ధతిలో పలు రకాలున్నాయి. ప్రస్తుతం ఎక్కువగా దీనిలోని నిరోధక పద్ధతి ప్రకారం నీటి ఉనికిని నిర్ధారిస్తున్నారు. నిర్దిష్ట ప్రదేశంలో విద్యుదయస్కాంత తరంగాలను



భూమిలోకి పంపి రీడింగును నమోదు చేసుకునే పద్ధతిని నిరోధక పద్ధతి (Restivity Method)గా పరిగణిస్తున్నారు. విద్యుత్తు నిరోధకం ఎక్కువగా ఉంటే కరెంటు తక్కువగా ఉంటుంది. ఆ ప్రాంతంలో నీరు లేదని నిర్ధారిస్తారు. కరెంటు ఎక్కువగా ఉంటే ఎక్కువ నీరున్నట్లు నిర్ధారిస్తారు. ఈ పద్ధతి ద్వారా ఆ ప్రాంతంలో నీటి నాణ్యత, పరిమాణం, నీరు ఆవరించి ఉన్న లోతును కూడా అంచనా వేస్తారు.

గురుత్వ అయస్కాంత పద్ధతి

భూగర్భంలోని రాతి రకాలను గుర్తించడానికి ఆ పద్ధతిని అవలంభిస్తున్నారు. రాళ్ళలోని పగుళ్ళు కూడా ఈ పద్ధతి ద్వారా గుర్తిస్తారు. పగుళ్ళలోని వీక్‌జోన్ (నీరుండే ప్రదేశాలు)లపై ఒక అంచనాకు రావడానికి ఈ పద్ధతి పాటిస్తున్నారు. వీటితో పాటు మరో రెండు పద్ధతులు కూడా ఉన్నాయి. చిన్న చిన్న డైనమేట్‌లను పేల్చడం ద్వారా వచ్చే తరంగాలను బట్టి నీటి ఉనికిని గుర్తించే పద్ధతిని సైస్మిక్ మెథడ్ అని పిలుస్తున్నారు. పరిసరాల నీటిలోని ధాతువులు, లవణాలు, ఖనిజాలను బట్టి నీటి ఉనికి తెలుసుకోవడాన్ని రసాయనిక విశ్లేషణగా అంటున్నారు. భూమి పైభాగంలోని పొరల్లో ఉన్న తేడాలను గుర్తించేందుకు విద్యుదయస్కాంత పద్ధతిని అవలంభిస్తున్నారు.

రైతాంగం చేయాల్సినవి

బోరు వేయడానికి ముందు రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఆత్మహత్యలు చాలా వరకు తగ్గిపోయే అవకాశాలున్నాయి.

1. పరిజ్ఞానం ఎంత పురోగతి సాధించినా, నిపుణులైన జియాలజిస్టులు నీటి కోసం అన్వేషించినా నూటికి నూరు శాతం నీరున్నట్లు చెప్పడం సాధ్యం కాదు. జియాలజిస్టులు భూమి పొరలు, ప్రాక్చర్లు, పరిసరాల వాతావరణం వంటివి అంచనా వేసి నీటి జాడలను చెప్తారు. దీనికి మానసికంగా ముందుగానే సిద్ధపడాలి.
2. మూఢనమ్మకాలు, పంచాంగ లెక్కలు, జాతకాలు, పూనకాలు(తెలంగాణలో శివసత్యులు) వంటి వాటిని గుడ్డిగానమ్మి బోర్లు వేయడానికి ఉపక్రమించవద్దు.
3. పచ్చికట్టె పుల్లలతోనూ, కొబ్బరికాయలతోనూ, దివ్య దృష్టితోనూ భూగర్భంలోని నీటిని కనుగొనడం సాధ్యం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.
4. అనేక కారణాల వల్ల రాష్ట్రమంతటా రోజురోజుకూ భూగర్భజలాలు ఆంధోళనాకరంగా అడుగంటి పోతున్నాయి. అందువల్ల బోర్లు వేయడం ఖచ్చితంగా అవసరమా అనేది ఒకటికి వందసార్లు ఆలోచించాలి.
5. జియాలజిస్టుల ఎంపికలోనూ జాగ్రత్త వహించాలి. అవసరమైతే నిజాయితీగా సలహాలు ఇచ్చేవారి సహకారం తీసుకోవచ్చు.
6. బోర్లు వేయడానికి ఖర్చు, బోరులో నీరు రాకుంటే ఆర్థిక పరిస్థితి ఏమిటన్నది ముందుగా ఒకసారి వేయడానికి ముందే ప్రణాళికను వేసుకోవాలి.

"తిరుపెమున కిద్దరాండ్రా
గంగ విడుము
పార్వతి చాలున్"

రాయలసీమ కరువుని చూసి తట్టుకోలేక పోయిన కవి శ్రీనాథుడు అల్లిన కవితాపాదాలు.

ఫ్లోరైడ్ విషం నీళ్ళు బాబోయ్!



భూగర్భజలాల్లో ఈ ఫ్లోరైడ్ విషం ఆందోళనాకరమైన స్థాయిలో ఉంది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి ఇటీవలి సర్వే ప్రకారం ఈ ఫ్లోరైడ్ 'రెడ్ ఎలర్ట్' స్థాయికి చేరింది. పంజాబ్ రాష్ట్రంలో ఫజిల్కా, జలాలాబాద్, ఫిరోజ్‌పూర్ జిల్లా బోర్డర్‌లో, హర్యానాలో గుర్గావ్, రివారి, మహేంద్రఘర్, హిసార్, ఫతేహాబాద్‌లలోని కొన్ని ప్రాంతాలు, ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావొ, రాయ్‌బరేలీ, సంభాద్రా, మధ్యప్రదేశ్‌లోని సిద్ధి జిల్లా, మహారాష్ట్రలోని బీద్ జిల్లా ఆంధ్రప్రదేశ్‌లోని నల్గొండజిల్లా, తమిళనాడులోని దిండిగల్ జిల్లాలలో ఈ ఫ్లోరైడ్ భూగర్భజలాల్లో పొంచి ఉంది.

పళ్ళు పచ్చబడిపోవడం, ఆర్థరైటిస్ అనే ఎముకల, కీళ్ళజబ్బులు, డెంటల్-స్కెలిటల్ ఫ్లోరోసిస్, కాళ్ళు వంకర తిరిగిపోవడం, చచ్చుబడిపోవడం, పళ్ళు ఊడిపోవడం లాంటి ఎన్నో ఉపద్రవాలు, అంగవైకల్యాలు సంభవిస్తున్నాయి. ఇంతటి ఎక్యూట్ టాక్సిన్‌కి భూగర్భజలాలిలా అయిపోవడానికి ఎన్నో కారణాలున్నాయంటున్నారు జియాలజిస్టులు. ప్రకృతిసహజ కారణాలు కొన్నయితే, మానవ కారణాలు మరికొన్ని. భూమి ఏర్పడుటలో కొన్ని పొరలలో జరిగే సహజ పరిణామాల వల్ల ఈ ఫ్లోరైడ్ సహిత మినరల్స్ ఏర్పడుతున్నాయి. వోల్కనిక్ యాక్టివిటీ వల్లకూడా కొన్నిరకాల వాయువులు ఫ్లోరైడ్ ప్రభావాన్ని కలిగిస్తున్నాయి. స్టీల్, అల్యూమినియం తదితర పరిశ్రమల కాలుష్యం వల్ల, ఫాస్ఫేట్ ఎరువుల వాడకం వల్ల ఈ ఫ్లోరైడ్ ప్రమాద స్థాయికి చేరింది.

సమిష్టి కర్తవ్యాలు

నీరు కనీసావసరమనేది అందరూ అంగీకరించిన తర్వాత ప్రకృతి సమతుల్యతను కాపాడాల్సిన అవశ్యకత ఉంది. 'మానవుడి అవసరాలకు సరిపడిన మేర వనరులను ప్రకృతి అందిస్తుంది. అత్యాశకు కాదు' అనే మహాత్ముడి మాటలను సదా మదిలో ఉంచుకుని వ్యవహరించాలి. బిందువులన్నీ కలిసి సింధువు అయినట్లుగా దుర్వినియోగం చేస్తే సముద్రాలు తరిగిపోతాయి. పొదుపు చేస్తే సముద్రాలవుతాయనే విషయం గుర్తుంచుకోవాలి. దీని కోసం ఎవరి స్థాయిలో వారు నీటిని పరిరక్షించడానికి వ్యూహాలను అనుసరించాలి. నగర ప్రాంతాల్లోని వారు రీఛార్జి గుంటలు(పిట్స్), కందకాలు(ట్రెంచెస్), రీఛార్జీ బావులు వంటి వాటి ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోనికి పంపాలి. గ్రామీణ ప్రాంతాల్లోని వారు గల్లీప్లగ్, సమతల ఆనకట్టలు, ఊటకుంటలు, చెక్‌డ్యామ్‌లు, భూ ఉపరితల కట్టలు వంటి వాటి ద్వారా నీటిని భూమిలోనికి పంపాలి. మొత్తం వర్షపు నీటిలో 11 శాతమే భూమి లోనికి ఇంకుతుందని అంచనా. ఈ శాతాన్ని ఏమాత్రం పెంచినా అది సమిష్టి ప్రయోజనానికే ఉపయోగపడుతుందని అందరూ గుర్తించాలి. నీటిని ఆదా చేయడం కూడా సంపాదించినట్లే కదా!



గణపతిబప్పా మోరియా

శంకర్

"గణపతిబప్పా మోరియా... గణపతిబప్పా మోరియా"

"గణపతి మహరాజ్ కీ..."

"జై"

భక్తుల జయజయధ్వానాలు మిన్ను మిట్టుతున్నాయి. ఎంతగా మిన్నంటుతున్నాయంటే... వినాయకచవితి రోజున భక్తులు ఘనంగా జరిపిన తన పుట్టినరోజు పండుగవేడుకలందుకుని ఆకాశమార్గాన తిరిగివెళ్తున్న అసలు వినాయకుడికి క్కూడా వినబడేంతగా...!

తన ఓన్ వెహికల్...సారీ...తన ఇష్ట వాహనం మూషికం ఏదో గొణుగుతూనే ఉంది. "ఇన్నాళ్ళూ ఉండి తమరి నిమజ్జనం సంబరాలప్పుడు వెళ్ళిపోదాం అంటారేవిటి స్వామీ" అనంది.

"ఔననుకో... ఈ సిటీలో నిమజ్జనోత్సవం మా బాగానే...జోరుగానే ఉంటదనుకో...కానీ..."

సగం ఒప్పుకుంటున్నట్టనిపించి...ఎలుక, ది వాహనం ఆగిపోయింది. ఇంకోపట్టు పడితే బొజ్జవినాయకుడు ఆగిపోతాడు...తనూ ఆ సంబరాల్లో ఈసారి ఏ స్పెషాల్టీ ఉంటుందో చూడొచ్చు కదా అనుకుంటోంది.

"అన్ని విఘ్నాలకూ అధిపతైనా మీరే అలా సంశయిస్తున్నారేంటి స్వామీ... ప్రతీ ఏడాదిలా ఈ ఏడూ నిమజ్జనం సంబరాలు చూసి వెళదాం రండి" అని అంది.

"నా భయం అదికాదయ్యా బాబు. ఏడాదికేడాది నా పేరుమీద జరిగే గొడవలకు అంతులేకుండా పోతోంది. ఈసారి ఏం చూడాల్సి వస్తుందోనని ముందే బయల్దేరు తున్నాను...దానికి తోడు విగ్రహాలు పేల్చివేయడానికి కుట్ర జరిగిందని పోలీసు కమిషనరంతటోడే అంటుంటేనూ..."

"మనం మానవమాత్రులం కాదన్న సంగతి మర్చిపోయి మానవులు చేసేవాటికి భయపడిపోతారేంటి స్వామీ. ఏదన్నా జరిగితే మనకేం అవుతుందీ... పదండి స్వామీ...మీ నిమజ్జన వేడుకలు కూడా చూసేసి తీరిగ్గా వెళదాం" అని తిరుగు ప్రయాణం వాయిదావేయించింది మూషికం.

"గణపతిబప్పా మోరియా...గణపతిబప్పా మోరియా...బోలో గణపతి మహరాజ్‌కీ..."

"జై...జై"

ఆ జయజయధ్వానాల మధ్యలోకి వచ్చేశారు ఎలుక, ఎలుకవాహనుడు వినాయకుడు. ఎందుకైనా మంచిదని అదృశ్యరూపాన ఉన్నారు. కిందటిసారి అలా కనబడకుండా ఉండనందువల్ల తననేమో నిమజ్జనం చేయాల్సిన వినాయకుడనుకుని క్రేన్‌హుక్‌కి తగిలించి హుస్సేన్‌సాగర్‌లో పడేశారు. ఇల్లనుకుని దగ్గర్లో ఉన్న లాబ్‌లోకి పారిపోయిన ఎలుకనేమో బోనులో పట్టి, తమ ఎయిడ్స్ నిరోధక వాక్సిన్ మందు ఎక్స్‌పెరిమెంట్‌కి ఉపయోగించుకున్నారు. దాన్నిడిపించుకుని, దానొంట్లోకెక్కించిన హెచ్ఐవి వైరస్‌లను మాయం చేసేటప్పటికి తల ప్రాణం తన తొండంలోకొచ్చింది. అందుకని ఈసారి ముందస్తుగానే అదృశ్యరూపం దాల్చారు.

"గణపతిబప్పా మోరియా...గణపతిబప్పా మోరియా..." భక్తజనం విరగబడిపోతున్నారు. తమ అరుపుల వాల్యూం చాల్లేదనో...వెరైటీగా లేదనో...కాగితబ్బూరలు చెవుల్లోకి గురిచూసి ఊదుతున్నారు. హడలిపోయినవారి వంక అదోరకపు తృప్తితో ఆనందపడిపోతున్నారు.

"స్వామీ వినాయకా చూచితిరా...మీ పై భక్తి ఎంత ఎత్తున పెరిగిపోయిందో...ఈసారి మీ విగ్రహం ఎత్తు మరో అడుగు పెంచేశారు"

"ఎత్తు పెరిగితే మన మీద భక్తి పెరిగినట్లేనా మూషికా..."

విఘ్నేశ్వరుని సందేహానికి జవాబన్నట్లుగా మైక్‌లో "...భక్త మహాజనులారా... ఈ ఏడాదికూడా మీమీద, మీ భక్తి మీద నమ్మకంతో మరింత ఖర్చు పెట్టి ఈ మహా వినాయకుణ్ణి తయారుచేశాం. గణపతి నవరాత్రుల దక్షిణల్లోనో, హుండీ కలెక్షన్లలోనో రాకపోతుందా అనుకున్న నా నమ్మకం నిలబడలేదు. అందుకని భక్తమహాశయులారా ఈ నిమజ్జన సంరంభంలోనైనా మీ భక్తిని భారీగా నిరూపించుకుంటారని ఆశిస్తున్నాను. జై బోలో విరాట్ గణేష్‌మహరాజ్ కీ..."

"జై..." జయజయధ్వానాలతో పాటు కాగితబ్బూరలు కూడా వంత కూశాయి. గణేషోత్సవ వాలంటీర్లు అనగా వీరభక్తులు పసుపుగుడ్డ కట్టిన స్టీలు బిందెలు, తాళం వేసిన, పసుపు-కుంకుం బొట్లుపెట్టిన రేకుడబ్బీలు పుచ్చుకుని మామూలు భక్తజనంలోకి వెళ్ళారు.

"ఇదంత నమ్మదగ్గదిగా లేదు స్వామీ...తమరి దివ్యనామం చెప్పి, గల్లీల్లోని ఛోటా-మోటా-బడా వీధిరౌడీలంతా సీజనల్

భక్తశిఖామణులైపోయారు. వారి బ్యాగ్గ్రౌండ్డెరిగిన వాళ్ళంతా కిక్కురుమనకుండా అడిగినంత చందా సమర్పించుకున్నారు కదా... ఇప్పుడేంటి ఈయన మైకులో అలా అర్థిస్తూ..."

"మూషికా...నెమ్మది నెమ్మది...నువ్వనే మాటలు వినబడ్డాయంటే... అసలే మన వీరభక్త గణేషులు సురాపాన సహితంగా ఉన్నారు" అని గొంతుతగ్గించి, "ఆ వనూళ్ళు ఈ విగ్రహ తయారీదారుకీ, తయారీశిల్పికి దక్కినట్లుగా లేదు. అందుకని వారి ఈ దూరశ్రవణయంత్రంలో అనగా మైకులోని అర్థింపు వేడుకోలు"

* * *

కానీ మామూలు జనం....అతి మామూలు జనం...రోజువారీ బతుకుపోరాటంలో అనేక చిక్కుముళ్ళతో సతమతమయ్యే జనం...గణేశుని కృప కోరుకుంటూ కిటకిటలాడిపోతున్నారు.

అంతటి జనసందోహం మధ్య నారాయణ తన బాల్యస్నేహితుడు కరీమ్‌సాహెబ్‌ని, వస్తానని వెంటబడ్డ కూతుర్ని కూడా వెంటేసుకుని వచ్చాడు. కరీమ్, నారాయణ ఒకరినొకరు విడిచిపెట్టివుండటం ఎవరూ చూడలేదు. పుట్టినూరు వదిలి బతుకుతెరువు చూసుకోడానికి ఈ మహానగరానికొచ్చినా ఇద్దరూ కలిసే వచ్చారు. రంజాన్‌లాంటి పండుగలకు కరీం ఇంట్లో నారాయణ, వినాయకచవితిలాంటి పండుగల్లో నారాయణ ఇంట్లో కరీం తప్పనిసరి.

అతిపెద్ద వినాయకదేవుణ్ణి చూస్తూనే తన్మయుడై నారాయణ ఎన్నిసార్లు మొక్కాడో తెలవదు.

"నారాయణా భాయ్ ఈ షాన్‌దార్ వినాయకుణ్ణి చూస్తే మన బందరులోని బారిమాం దర్గా దగ్గర ఉందీ చూడు ఆ పంజాలో ఉన్నా బడా పీరు గుర్తుకు వస్తుంది భాయ్" అన్నాడు కరీం.

విరాట్ వినాయకుడిని ప్రతీసంవత్సరంలాగే ఈ ఏడు దర్శనం చేసుకుందామని వచ్చారు.

విరాట్ వినాయకుడిని నిలబెట్టిన పందిరి దగ్గరే మొక్కుకుందామనుకున్నాడు కానీ...తనకు వీలుపడక, తనకు వీలుపడితే తన దోస్త్ కరీమ్‌కి వీలుపడక ఆఖరికి నిమజ్జనం రోజునొచ్చారు. పదిహేనేండ్ల కూతురు లక్ష్మి నేనూ చూస్తాను నాయనా అని వెంటబడితే...భార్య వారిస్తున్నా తీసుకొచ్చాడు. ఆమె తన భర్తకే కాక "కరీమన్నయ్యా పిల్ల జాగ్రత్త" అనిచెప్పినాక గానీ వెళ్ళనీయలేదు.

"నాయనా చూడు నాయనా...ఈ వినాయకుడు ఎంత బాగున్నాడో నాయనా.." అంటోంది.

రకరకాల భంగిమల్లో ఉన్న వినాయకుల ఊరేగింపులు రకరకాల మేళతాళాలతో రీవిగా కదుల్తున్నారు.

సిటీలోని చాలా వినాయకులకు ఆ రోజు నిమజ్జనం రోజు. అందుకని లిబర్టీ, ట్యాంక్‌బండ్, నక్లెస్‌రోడ్డు, ఖైరతాబాద్ చౌరాస్తా వరకూ ఉన్న రోడ్లన్నింటా వినాయక విగ్రహాల ఊరేగింపులతో నిండిపోయింది.

నిమజ్జనాలకై వినాయక ప్రతిమలు బుద్ధిగా క్యూ కట్టి లైనుగా కదులుతున్నాయి. ఇవన్నీ ఒకెత్తు. విరాట్ వినాయకుడొక్కడే ఒకెత్తు. దూరానికి అంతెత్తు వినాయకుడు కనబడుతున్నాడే గానీ... ఆ విరాట్ వినాయకుడి దగ్గరకు వెళ్ళాలంటేనే గగనంలాగా ఉంది.

విరాట్ వినాయకుని తీసుకొస్తున్న భారీ వాహనం ముందు చెవులు చిల్లులు పడేటట్లు వాయిస్తున్న డప్పులు, డోళ్ళు, బ్యాండ్ వాయిద్యాలు, రకరకాలుగా గెంతుతున్న కుర్రకారు. వారిని దాటుకుని ముందుకెళ్లాలని నారాయణ, కరీంభాయ్‌ల ప్రయత్నం. అక్కడున్న హుండీలో తన చేతిలో మడిచిపెట్టుకున్న పదహారు రూపాయలు దక్షిణ వేసి, అప్పుడు పెట్టే ప్రసాదం భక్తిగా కళ్ళకద్దుకుని తినాలని అతని ఆతృత.

నారాయణ తమ దర్గాలకొస్తే అక్కడ డిబ్బీలో దక్షిణ వేసి, అక్కడి బెల్లబ్బూందీ ప్రసాదంగా తీసుకుంటాడు కదా, అందుకని తనూ వినాయకుడి హుండీలో తమ ఇస్లాం పవిత్ర సంఖ్య 786 పైసలు వేసి పులిహోర ప్రసాదం తీసుకుందామనుకున్నాడు కరీం సాహెబ్.

నారాయణ తన కూతురు చెయ్యిపట్టుకుని ఆ జనసందోహం మధ్యనుంచి వెళ్ళుతున్నాడు. తప్పిపోకుండా ఉంటుందని లక్ష్మి రెండో చెయ్యి పట్టుకుని కరీంభాయి వెనుక నడుస్తున్నాడు. డ్యాన్సులేసే కుర్రాళ్ళకు తమ పక్కనుంచి వెళ్తున్న లక్ష్మి కంటపడింది.

డ్యాన్సులేస్తున్నట్లుగా లక్ష్మి మీదకు తూలాడొకడు. వేయరాని చోట చేతులువేయడం ఆ పసియువతి అర్థం చేసుకోలేకపోయింది. విరాట్ వినాయకుడినే చూస్తూ హుండీలో దక్షిణ వేయడానికెళ్ళిపోతున్న తండ్రి కొద్దిపాటి దూరమయ్యాడు. కరీంసాహెబ్ బంధువులెవరో మేళాలు తాషా వాయించేవాళ్ళలో కనబడితే అతడిని పలుకరించడానికెళ్ళాడు. లక్ష్మి విడిగా ఒంటరిగా అయిపోయింది. అంతే...

"గణపతిబప్పా... మోరియా.... గణపతి బప్పా మోరియా" అదోరకపు భక్తిపరుల డ్యాన్సులు జరిగిజరిగి లక్ష్మిని చుట్టుముట్టేసినట్లుగా కదిలింది.

మొదట్లో అర్థంకాని లక్ష్మికి ఈ కుర్రగుంపు కావాలనే తనమీద పడుతున్నట్లు అర్థం అయిపోయింది.

"నాయనా...నాయనా..." అరుస్తోంది. బూరలరుపులు కమ్మేశాయి.

"కరీం మావయ్యా...కరీం మావయ్యా"... కాగితబ్బూరలు మరింత జోరయ్యాయి.

డప్పులు, బ్యాండ్‌మేళాల చప్పుళ్ళు, కాగితబ్బూరల మోతల్లో లక్ష్మి అరుపులు తండ్రి నారాయణకు, కరీంసాహెబ్‌కి వినపడనేలేదు.

తాషా వాయించే కరీం బంధువు పలకరింపు మాటలు మాట్లాడుతునే..."దేఖో భాయ్...ఈ పోరగాళ్ళు మస్తు జనాల్ని సతాయిస్తుండ్రు. బగమంతుడున్నాడని కూడా లేదు. ఆడపిల్లనెట్లా బనాయిస్తున్నరో జర సూడు" అంటే అటు చూశాడు. అంతే ఒక్కుదుటున "బేటీ...లక్ష్మీబేటీ" అనరుస్తూ కరీం లక్ష్మి దగ్గరకు పరుగెత్తాడు.

ముందుకెళ్ళిపోయిన నారాయణ తనపక్కన కూతురు, స్నేహితుడు ఇద్దరూ కనబడక వెనెక్కి తిరిగి చూశాడు. డ్యాన్సులేసే కుర్రాళ్ళ మధ్య తోపులాటలో కరీం, తన కూతురు పెనుగులాడుతూ కనబడ్డారు.

"అరే బే...గధే కె ఔలాద్...ఆడపిల్లను బదనామ్ చేస్తార్రా..." అనరుస్తున్నాడు కరీం.

దానికేం జవాబుంటుంది ఆ గుంపు దగ్గర? కానీ...తమ శునకానందానికి మా చెడ్డ డిస్టబెన్సుగా తోచింది వాళ్ళకు.

తమ బంధువుకేం జరుగుద్దోనని తాషా వాయించే అబ్దుల్లా, తన కూతురుకి స్నేహితుడికేమైందోనని వాళ్ళ దగ్గరకొచ్చిన నారాయణల పిలుపులను బట్టి తమ అకృత్యానికడ్డుపడ్డవాడొక ముస్లిం అని ఆ గుంపుకి తెలిసింది. ఆ గుంపులోని కుర్రాళ్ళలో కొందరు వాళ్ళపేటలో జరిగే ఆరెస్సెస్ శాఖా మీటింగులకు, సాయంకాలం పూటల్లో పథచాలక్‌లు నిర్వహించేవాటికి వెళ్తుంటారు. మొన్నీమధ్య ఆయనెవరో వచ్చి గణేష్ ఉత్సవాల్లో ముస్లిం తీవ్రవాదులు బాంబులతో వినాయకుడి బొమ్మల్ని పేల్చేయడానికి వస్తున్నారని చెప్పడం గుర్తొచ్చింది. ఆ సాకుతో వీడిపని పట్టొచ్చనే ఓ చిలిపి ఆలోచనొచ్చింది.

"అరె కరీంసాహెబ్...ఇక్కడినుంచే పెట్టుకుని వెళ్ళిపోదాం" అని చేతులు జోడిస్తూ మొక్కుకుని వెళ్దామన్నట్లు అన్నాడు నారాయణ.

ఎలాగైనా అక్కణ్ణించే పంపించేస్తే బాగుంటుందనిపించి అబ్దుల్లా కూడా..."యా అల్లా...ముందునువ్విక్కడనుంచి బయలుదేరు కరీం" అని హెచ్చరించాడు.

"లేదు భాయ్...మనమూ ఆ వినాయకుడి దగ్గరకెళ్ళే చేద్దాం..." అనంటున్నాడు కరీం.

ఈ సంభాషణ ఆ గుంపుకి వేరే రకంగా మలిచేందుకు ఉపయోగపడ్డాయి. వెంటనే ఒకడు కరీం చొక్కా పట్టుకుని గుంజుతూ..."ఏం చేస్తార్రా వినాయకుడి దగ్గరదాకా వెళ్ళి? ఎక్కడపెట్టావురా బాంబు తురక నా కొ..." అంటూ పడేసి కొట్టడం ప్రారంభించారు. ఆ కలకలం ఇంకాస్త మందికి చేరింది. ఎవరో ముస్లిం ఏదో చేయడానికొచ్చాడంట అనే మాట అంటుకోబోయింది.

తాషా వాయించే అబ్దుల్లాకి వెంటనే ఏదో తోచింది. గబగబా వినాయకుడి విగ్రహం దగ్గరున్న పళ్ళెంలో ఉన్న గులాం తీసుకొచ్చి కరీం మొఖానికి పెద్దబొట్టులాగా పెట్టాడు. మిగిలిన గులాం అతని చొక్కామీద కొట్టాడు. తలపైనున్న టోపీ తీసి జేబులో పెట్టి..."జై బోలో గణేష్ మహరాజ్ కీ..." అనరుస్తూ...చుట్టూ ఉన్నవారిచేత కూడా "గణపతి బప్పా మోరియా" అని కేకలేయిస్తూ నారాయణ, కరీం, లక్ష్మిలను ఆ గుంపుకి అందకుండా బయటకు తీసుకెళ్ళిపోయాడు.

అది గమనించిన ఆ ఆకతాయిగుంపు వాళ్ళను వెన్నంటబోయింది. అప్పటిదాకా ఇదంతా చూస్తూ ఉండిపోయిన మన బొజ్జవినాయకుడి బంటు ఎలుక ఇక సహించలేకపోయింది. తుర్రున పరుగెట్టుకెళ్ళి ఆ ఆకతాయి కాలు పట్టుకుని ఒక్క కొరుకు కొరికింది. వాడు కాలువుచ్చుకుని అబ్బా అంటూ కూర్చుండిపోయాడు. ఏమైందంటూ వాడి జట్టంతా కూర్చున్నారు. ఏదో గుచ్చుకుందని, ఏం గుచ్చుకుందాని వెతుక్కుంటున్నారు. ఏ విగ్రహానిదో గానీ పెద్ద శీలమేకు పడివుందక్కడ.

జనసందోహం ఆగదు కదా.."గణపతిబప్పా...మోరియా...గణపతిబప్పా మోరియా..."

"జై బోలో విరాట్ గణపతిమహరాజ్ కీ..."

"జై...జై"

అంపశయ్య నవీన్

"ఏమిటండీ రెడ్డి గారూ! బొత్తిగా కనిపించడమే మానేశారు?"

"ఇప్పుడైతే కనిపిస్తున్నాను గదండీ రావుగారూ!"

"ఇప్పుడు కనిపిస్తున్నార్లెండి... నాకేమీ కళ్ళ జబ్బు రాలేదు."

"మీకు కళ్ళ జబ్బొచ్చిందని నేనన్నానా?"

"అన్లేదుగానీ అన్నంత పని చేశారు.. అది సరేగానీ, ఏమిటలా చిక్కిపోయారూ? ఏమైనా సమస్యలా?"

"అన్నీ సమస్యలే... చిక్కిపోక ఛస్తామా? ఇన్ని సమస్యలు పెట్టుకొని ఇంకా బతికే ఉన్నందుకు సంతోషించాలి."

"ఏమయ్యిందేమిటి? అంత నిర్వేదంతో మాట్లాడుతున్నారు."

"ఏమికాలేదని అడగండి.. మొన్న మా ఫ్యామిలీలో ఒక దారుణం జరిగింది. నేను కాబట్టి గుండెరాయి చేసుకొని బతుకుతున్నాను. మరొకడైతే గుండెపగిలి చచ్చేవాడు."

"అంత దారుణం ఏం జరిగిందో చెప్పండి."

"వారం రోజుల క్రితం మా ఆవిడ, మా పెద్ద కూతురు మా దగ్గరి బంధువులింట్లో జరుగుతున్న పెళ్ళికని వెళ్ళారండీ... నాకేవో పనులుండటం వల్ల నేను వెళ్ళలేకపోయాను. మా యిళ్ళల్లో పెళ్ళిళ్ళంటే మీకు తెలుసుకదా. మా వాళ్ళు చాలా హంగామా... చాలా ఆర్భాటం చేస్తారు కదా.. ముఖ్యంగా మా ఆడవాళ్ళు... బీరువాల్లో మూల్గుతున్న పట్టుచీరలన్నీ బయటకు తీస్తారు. బాంకులాకర్లలో ఉన్న బంగారు ఆభరణాలన్నీ బయటకొస్తాయి. ఒంటినిండా నగలు పెట్టుకొని, ఇరవై ముప్పైవేల పట్టుచీరలు కట్టుకొని ఒకర్నొకరు చూసుకుంటూ పెళ్ళిళ్ళను అటెండ్ చేస్తారు. మా ఆవిడ, మా కూతురు కూడా రెండు పెద్ద పెద్ద సూటుకేసుల నిండా పట్టు చీరలు, బంగారు నగలు పెట్టుకొని హైదరాబాద్ పెళ్ళికెళ్లారు. పెళ్ళి అటెండ్ చేశారు. పెళ్ళి ఉదయం పది గంటలకు. పెళ్ళయ్యాక భోజనం కూడా చేసి, పెళ్ళి పిల్లనూ, పిల్లవాడ్ని పెళ్ళి పిల్ల ఊరికి పంపించేసి సాయంత్రం ఏడవుతుండగా తిరుగు ప్రయాణానికని హైదరాబాద్‌లోని ఇమ్లీబన్ బస్సుస్టేషన్ చేరుకొని వరంగల్ వెళ్ళే బస్సు కోసం వెయిట్ చేస్తున్నారు. ఓ పదిహేను నిమిషాల్లోనే బస్సొచ్చేసింది. చాలా హెవీ రష్ ఉందిట. మా వాళ్ళు సూటుకేసులు పట్టుకొని బస్సెక్కే ప్రయత్నం చేస్తోండగా ఇద్దరు యువకులు మీ సూటుకేసుల్ని మేం బస్సులో పెట్టేస్తాం.... ఇటివ్వండి అన్నారు. వాళ్ళను చూస్తే మంచివాళ్ళు గానే ఉన్నార్ట. బాగా చదువుకున్న వాళ్ళలాగే, సంస్కారవంతుల్లాగే కనిపించారట. మా వాళ్ళు వాళ్ళకు సూట్‌కేసులిచ్చారు. వాళ్ళు మా వాళ్ళకంటే ముందుగానే బస్సెక్కి ఆ సూటు కేసుల్ని జాగ్రత్తగా పైన పెట్టేశారట. మా వాళ్ళు కూడా బస్సెక్కి సూటుకేసుల్నొకసారి చూసుకొని వాళ్ళ సీట్లల్లో కూర్చున్నారట. ఏడుంబావుకు బస్సు బయల్దేరింది. సిటీ అవుట్ స్కర్ట్స్ దాటాక బస్సులో లైట్లన్నీ ఆర్పేశారు. మా వాళ్ళు బస్సులో హాయిగా నిద్రపోయారట. పదింటికి బస్సు వరంగల్ చేరింది. సూటుకేసులు పెట్టిన చోట క్షేమంగా వున్నాయి. వాటిని తీసుకొని మా వాళ్ళు ఇంటికొచ్చారు. ఇంటికి రాగానే సూటుకేసులు తెరచిచూస్తే ఇంకేముంది... సూటుకేసుల్లో ఏమీలేదు. మొత్తం ఖాళీ! పది పట్టుచీరలు, రెండు పది పది తులాల నెక్లెస్‌లు, రెండు వడ్డాణాలు. ఇంకా ఎన్నో చిన్న చిన్న వస్తువులు... మొత్తం మాయం!"

"మై గాడ్! ఇంత ఘోరం ఎలా జరిగిందంటారు?"

"అందంగా, చలాకీగా కనిపించిన ఆ యువకులే ఈ పని చేసుంటారని స్పష్టమైపోయింది. బస్సులో లైట్లు ఆర్పేశాక అందరూ నిద్రపోతున్న సమయంలో వాళ్ళు మా రెండు సూటుకేసుల్ని తెరిచారు. అన్నీ వాళ్ళ దగ్గరున్న బ్యాగుల్లో సర్దేసుకున్నారు.. బస్సు భోనగిరిలో ఆగినప్పుడు హాయిగా దిగి వెళ్ళిపోయారు.."

"పోయిన వస్తువుల విలువ ఎంతుంటుందో"

"ఓ ఐదు లక్షలుంటుందని అంచనా వేశాం... పోలీసులకక్కూడా ఆ సూటుకేసుల్ని చూపించాం. వాళ్ళేమనుకున్నారంటే ఏ సూటుకేసులో ఏముందో తెలుసుకునే మెటల్ డిటెక్టర్స్ లాంటి పరికరాలు దొంగల దగ్గరుంటున్నాయట. అలాంటి మెటల్ డిటెక్టర్స్‌తో ఆ దొంగలు మా వాళ్ళ దగ్గరున్న సూటుకేసుల్లో బోల్డు బంగారం ఉందని కనుక్కున్నారట. సహాయం చేస్తున్నట్టుగా నటించి వాటిని వాళ్ళకందుబాటులో ఉండేచోట పెట్టారు. గప్, చిప్‌గా పని పూర్తి చేసుకొని వెళ్ళిపోయారు"

'అసలు మన ఆడవాళ్ళకు ఈ చీరెల మీద, ఈ నగల మీద ఇంత మోజెందుకో నాకర్థం కాదు."

"మోజని అంత నెమ్మదిగా అంటున్నారా? నన్నడిగితే అది పిచ్చంటాను. ఎన్ని చీరలున్నా చీరలవాడో, చీరల షాపో కనిపిస్తే చాలు చీరల బేరానికి వెళ్తూనే ఉంటారు. చీరలు కొంటూనే ఉంటారు. నల్గురు ఆడవాళ్ళు కలుసుకుంటే చాలు.... చీరలు.. నగలూ... ఇవే వాళ్ళు మాట్లాడుకునే విషయాలు... రోజూ ఓ కొత్త చీర కట్టినా తరిగిపోనన్ని చీరలు కొంటూనే ఉంటారు. నగలు చేయించుకుంటూనే ఉంటారు. తోటి ఆడవాళ్ళు కనిపించగానే నేను కొత్తగా ఈ చీరలు కొన్నానని చూపించుకుంటూనే ఉంటారు. పోనీయ్ అన్ని చీరలు కొన్నారు గదా... వాటిని కట్టుకుంటారా అంటే పెళ్ళిళ్ళలోనో, పేరంటాళ్ళలోనో తప్ప వాటిని కట్టుకోరు. ఆ కాస్సేపు కట్టుకొని, ఇంటికి రాగానే విడిచేసి బీరువాల్లో దాచేసుకుంటారు. నగల విషయంలోనూ ఇంతే... పెళ్ళిలో ఉన్నంతసేపే పెట్టుకుంటారు. నాకిన్ని నగలున్నాయని, ఇన్ని చీరలున్నాయని బయటి ప్రపంచానికి చూపించుకోవడం కోసమే ఈ చీరలూ, నగలూ. మామూలు సమయాల్లో అవెప్పుడూ బీరువాల్లోనో, బాంక్‌లాకర్లలోనో మూల్గుతుండాల్సిందే... ఎప్పుడో ఒకసారి వాటిని బయటకు తీయటం... ఏ దొంగలపాలో చెయ్యడం... లబోదిబోమని మొత్తుకోవడం... 'ఛీ ఛీ! మన ఈ మధ్యతరగతి ఆడవాళ్ళకు బుద్ధిరాదండి... ఉన్న చీరలు చాలవా? మళ్ళీ ఎందుకు చీరలు కొంటున్నారని మనం ఎంత మొత్తుకున్నా చెవిటివాడి ముందు శంఖం ఊదటం లాంటిదే అవుతుంది. ఈ చీరల మీద, నగల మీద పెడుతున్న డబ్బును ఏ పరిశ్రమ మీదనో, ఏ అనాథాశ్రమాల మీదనో పెడ్తే ఎంతోమంది బాగుపడే వాళ్ళు కదా... ఆ కనువిప్పు మన కళ్ళకెప్పుడు కలుగుతుందంటారు?"

"అందరాడవాళ్ళూ ఇంతేనంటారా"

"అబ్బెబ్బే... అలా నేనెందుకంటాను?... కొందరాడవాళ్ళు... వాళ్ళ ఆలోచనలూ చెప్పానంతే... చాలామంది పని మహిళలు, శ్రామిక మహిళలకు కట్టుకోను చీరుంటే విడవనుండదు.. ఉన్నొకటి విడిచారా కట్టుకోను ఏదోకటి చుట్టుకోవడమే కదా... హెచ్చు తగ్గులున్న సమాజంలో జీవనవిధానాలు.. ఆలోచనా తీరుల్లో చూశావా ఎంత వైవిధ్యమో!"

జోస్యం

జె.పురుషోత్తం

రామాపురంలో శంకరశాస్త్రి అనే జ్యోతిష్కుడు నివసించేవాడు. ఎవరికైనా జోస్యం చెప్పాడంటే కచ్చితంగా జరిగి తీరుతుందనే నమ్మకం వుంది జనానికి. అందుకే అతనితో జోస్యం చెప్పించుకోవాలని తహతహలాడేవారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసేవాడు శంకరశాస్త్రి.

అయితే శంకరశాస్త్రి ఇంటి పక్కనే నివసించే విశ్వనాథం ఎప్పుడూ జోస్యం చెప్పించుకునేవాడు కాదు. పైగా ఇటువంటి వాటిని అస్సలు నమ్మేవాడు కాదు. జరగబోయే సంఘటనలను ముందే చెప్పడం సాధ్యంకాదని, జోస్యం వట్టి బూటకమని వాదించేవాడు.

ఒకనాడు శంకరశాస్త్రి విశ్వనాథంతో, "ఎంతోమంది నాతో జోస్యం చెప్పించుకోడానికి క్యూ కడతారు. కానీ నువ్వొక్కడివే చెప్పించుకోవు. నేను జోస్యం చెప్పానంటే అది ఖచ్చితంగా జరిగి తీరుతుంది. భవిష్యత్తులో జరిగే ప్రమాదాలు, కష్టనష్టాలను ముందే తెలుసుకుని జాగ్రత్తపడొచ్చు. జోస్యం వల్ల ఇంకా చాలా లాభాలున్నాయి. ఇకనైనా నువ్వు నీ మూర్ఖత్వాన్ని వదిలి జోస్యం చెప్పించుకో..." అన్నాడు గర్వంగా.

అప్పుడు విశ్వనాథం, "నేను జ్యోతిష శాస్త్రాన్ని నమ్మను. డబ్బు కోసం అమాయకులతో నీలాంటి తెలివైనవాళ్లు ఆడే ఆట ఇది. మీరు జరుగుతాయని చెప్పిన వాటిల్లో 90శాతం జరగనే జరగవు. ఏవో కొన్ని సంఘటనలు యాదృచ్ఛికంగా జరిగితే అది మా ప్రతిభే అంటూ మీరు ప్రచారం చేసుకుంటారు. అమాయకులు అది నమ్మి మిమ్మల్ని ఒక గొప్ప జ్యోతిష్కుడిగా, దేవుడిగా భావిస్తారు" అని అన్నాడు.

శంకరశాస్త్రి కోపంగా, "నా జోస్యాన్ని హేళన చేస్తావా? అయితే, ఇవాళ నీకు జరగబోయే ప్రమాదాన్ని గురించి ఇప్పుడే చెప్తాను. ఇది కచ్చితంగా జరిగి తీరుతుంది. ఆ భగవంతుడు సైతం నిన్ను కాపాడలేడు" అంటూ విశ్వనాథం చేతిని పరిశీలించడం మొదలుపెట్టాడు. "నీకు సర్పగండం వుంది. విషసర్పం నిన్ను కాటేసి, నీ ప్రాణాలు తీస్తుంది" అన్నాడు. అతని మాట పూర్తయ్యీ కాకముందే ఒక పాము చరచరా పాక్కుంటూ విశ్వనాథం వద్దకు వచ్చింది. తన జోస్యం నిజమవబోతున్నందుకు సంబరపడిపోయాడు శంకరశాస్త్రి. అయితే, పాము విశ్వనాథాన్ని వదిలి శంకరశాస్త్రిని కాటేసి పక్కనే వున్న పొదల్లో దూరింది.

అంతే. శంకరశాస్త్రి నేల మీద పడి నురగలు కక్కసాగాడు. అది గమనించిన విశ్వనాథం వెంటనే అతణ్ణి దగ్గరలోని ఆస్పత్రిలో చేర్పించాడు. డాక్టరు గారు పాము విషానికి విరుగుడు మందు ఇవ్వడంతో ప్రాణాపాయం తప్పింది.

అప్పుడు విశ్వనాథం, ''నాకు సర్పగండం వుందన్నావు. మరి నీకు సర్పగండం వుందని తెలుసుకోలేకపోయావా?'' అని అడిగాడు.

శంకరశాస్త్రి తల వంచుకొని, "నన్ను క్షమించు. జోస్యం చెప్పడం వట్టి బూటకమే. భవిష్యత్తులో జరిగే సంఘటనలను ముందే ఊహించి చెప్పడం మానవమాత్రులకు సాధ్యం కాదు. మనిషి జీవితంలో తరచూ జరిగే సంఘటనలనే మేమూ చెప్తాం. పొలాల్లో పని చేసే వారికి పాముగండం వుందని, రోడ్ల వెంట తిరిగే వారికి స్కూటర్ ప్రమాదం వుందని చెప్తాం. యాదృచ్ఛికంగా ఆ సంఘటనలు జరిగితే జనం మమ్మల్ని గొప్ప వ్యక్తులుగా భావిస్తారు. నిజానికి ఇందులో మా గొప్పతనం ఏమీ లేదు. ఇక నుండి నేను బూటకపు జోస్యాన్ని వదిలేస్తాను" అన్నాడు కళ్లనీళ్ల పర్యంతమవుతూ.

శంకరశాస్త్రిలో వచ్చిన మార్పుకి ఎంతగానో సంతోషించాడు విశ్వనాథం. ✤



చిన్నారి చిత్రకారులు

ఎన్.ధరణి, 9వ తరగతి, ప్రగతి విద్యా నికేతన్, కంబం, ప్రకాశం.



కె.సాహిల్, 2వ తరగతి, పి అండ్ టి జ్ఞానదీప్ స్కూల్, అశోక్‌నగర్, హైదరాబాద్.



మహ్మద్ రఫి, 8వ తరగతి, లయోలా ఉన్నత పాఠశాల, స్టేషన్ ఘన్‌పూర్, వరంగల్.

ఇంగ్లీషు పజిల్-10

B	O	M	N	Y	O	I	L
R	M	U	R	A	S	N	P
P	E	A	N	U	T	S	E
S	S	B	C	X	B	O	A
A	N	A	O	N	U	S	N
T	O	B	O	N	T	R	U
U	V	S	K	A	T	O	T
M	A	V	I	Z	E	R	B
N	B	Z	E	M	R	L	U
O	S	R	S	P	C	A	T
P	B	T	A	E	M	T	T
C	A	N	D	Y	Z	A	E
R	M	B	O	R	M	P	R

చిన్నారులూ! ఈ వారపు ఇంగ్లీషు పజిల్‌లో కొన్ని పదాలు వున్నాయి. అవన్నీ వేరుశనగ కాయలతో తయారైనవే. మరి అవేంటో కనిపెట్టాల్సిన పని మాత్రం మీదే. ముందు ఆ పదాలను గుర్తించి సున్నా చుట్టండి. తర్వాత వాటిని కార్డుమీద రాసి మాకు పంపండి. మా చిరునామా: **ఇంగ్లీషు పజిల్,** బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాదు.

పజిల్ -8కి సమాధానాలు రాసినవారు

(పేరు పక్కన వున్న నెంబరు వారు గుర్తించిన పదాల సంఖ్య)

బి.మౌనిక శ్రీ సత్య (10), 5వ తరగతి, ఎస్‌కెడి కాలనీ, ఆదోని. **కె.శ్రీఅనూహ్య (16)**, 6వ తరగతి, బ్రాడీపేట, గుంటూరు. **పి.శేఖర్ (1)**, 10వ తరగతి, అమన్‌గల్, మహబూబ్‌నగర్. **ఎస్. నాగలక్ష్మి (18)**, 7వ తరగతి, చంద్రయ్యపేట, విశాఖ. **భూపతి అర్జున్ (20)**, 9వ తరగతి, కోటపాడు, విశాఖ. **కె.మహేష్ (2)**, 5వ తరగతి, దెబ్బడ గూడ, కందుకూరు. **బిఆర్‌వి ప్రసాద్,** (8), 10వ తరగతి, టేకులపల్లి, ఖమ్మం.

❋

ఇంగ్లీషు పజిల్-9 జవాబులు

BICUSPIDS	CLEANING	FLOSS
BRACES	CROWN	FLUORIDE
BRUSH	DENTIST	INCISORS
CANINES	ENAMEL	MOLARS
CAP	EXAMS	ROOT
CAVITY	FILLING	WISDOM

తేడాలు కనుక్కోండి



హాయ్ నేస్తాలూ! ఈ వారం మీ ముందుకు ఇద్దరు దొంగలు వచ్చారు. వారు చూడడానికి ఒకేలా వున్నారు. కానీ కొన్ని తేడాలు వున్నాయి. అవేంటో మీరు చెప్పాలి. అయినా మీలాంటి పిడుగులకు వాటిని కనిపెట్టడం అంత కష్టమేమీ కాదని మాకు తెలుసులే. మరి వెంటనే పెన్నో, పెన్సిలో తీసుకుని ఆ తేడాలు ఎక్కడెక్కడ, ఎన్ని వున్నాయో గుర్తు పెట్టండి. ❋

బాలనేస్తాలు

వీరి వీరి గుమ్మడిపండు...

వీరి పేరేమి?

హాలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో ఎవరొచ్చారో చెప్పండి. ఆ... ఆ మాటను వెంటనే ఇవాళే ఇప్పుడే కార్డుమీద రాసి పంపండి. అప్పుడే మీ పేరు, ఊరు, తరగతి మేం ప్రచురించగలుగుతాం. మరి మా చిరునామా: **వీరి వీరి గుమ్మడిపండు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాదు.

గతవారపు సమాధానం: **రాజా రవివర్మ**

సరైన సమాధానం రాసిన వారు

కె. శ్రీ తన్మయ, 2వ తరగతి, గుంటూరు. ❋

వి'చిత్రం'

హేయ్ చిన్నారులూ! ఇవాళ వి'చిత్రం' చూశారా! అందులో మీకు ఏం కనిపిస్తున్నాయి? చెప్పండి చెప్పండి! 'కాకులు దూరని కారడవి, చీమలు దూరని చిట్టడవి. అని కథల్లో చదివామే. అలాంటి ఒక అడవి. అందులో ఓ నక్క ఎటో చూస్తోంది. ఇంకా పెద్ద పెద్ద వృక్షాలు, తీగలు, పూలు... ఇంకా ఏవేవో వున్నాయి' అంటున్నారు నేస్తాలు. కానీ పిల్లలూ! ఇందులో 'మీరు గమనించని ప్రాణులు కొన్ని వున్నాయి. బాగా పరిశీలనగా చూస్తేగాని తెలియదు. బొమ్మ మొత్తం బాగా చూసి అవేంటో కనిపెట్టండి. ఒకవేళ తెలియకపోతే పుస్తకం తిరగేసి చూడండి.

ఈ చిత్రంలో ఒక నక్క, రెండు పక్షులు (చెట్టు మీద రెండూ ఒకే చోట వున్నాయి), గుర్రం తల, మనిషి తల వున్నాయి. కనిపించాయా!

జవాబు

చేపలు చేద్దామా!

నేస్తాలూ!

పోయినసారి చెప్పకున్న పేపర్ దీపాలు చేశారా! మీ పెద్దవాళ్లు మెచ్చుకున్నారా? అందుకే ఈ వారం మీకోసం పేపర్‌తో చేపలు చెయ్యడం ఎలాగో నేర్పబోతున్నాం. సంతోషమేనా!



పేపర్ ఫిష్ చెయ్యడానికి ఏమేం కావాలంటే... క్రేయాన్లు, పేపరు, పెన్ను. అంతే. ఇవి మీ దగ్గర ఎటూ వుంటాయి కాబట్టి గబగబా చేసేద్దామా!



ముందు చతురస్రాకారపు తెల్లటి కాగితం తీసుకోండి. దీన్ని మధ్యకు మడవండి. తర్వాత దాన్ని మళ్లీ మధ్యకు మడవండి. ఇప్పుడు నాలుగు చీలికలు కిందకు వచ్చేట్లు పట్టుకోండి. తర్వాత ఏం చెయ్యాలంటే... పైన కొసగా వుండే అక్కడ పట్టుకుని మధ్యకు మడవండి. ఇప్పుడు అన్ని మడతలను తీసెయ్యండి.

ఇప్పుడేం చెయ్యాలంటే..... మళ్లీ కాగితాన్ని మధ్యకు మీ వైపుకి మడవండి. ఇప్పుడు మీకు నాలుగు సమాన త్రికోణాకారాలు కనిపిస్తాయి. అవునా!

ఇహ అటు చివరి, ఇటు చివరి త్రికోణాలను లోపలికి మడవండి (బొమ్మలో కనిపిస్తోందే. అచ్చం అలాగన్నమాట). మీ చేతిలో వున్న కాగితం కూడా త్రికోణం లాగే వుంటుంది.



ఆ తర్వాత పైన బొమ్మలో చూపించినట్టు మడత పెట్టండి. అంతే పేపర్ ఫిష్ రెడీ. కాకపోతే పెన్సిల్ తీసుకుని కన్ను గియ్యండి.

తర్వాత క్రేయాన్లు తీసుకుని ఈ పేపర్ చేపలకు మీకు నచ్చిన రంగులు అద్దండి. వాటిని ఏ గోడమీదో వరుసగా అతికిస్తే భలే కలర్‌ఫుల్‌గా వుంటుంది. ఇంక మీ ఇంటికి వచ్చినవారి చూపంతా ఈ చేపల మీదే వుంటుంది.



పేపర్ బొమ్మలు ఎలా వుంటున్నాయి?

ఫ్రెండ్స్! మీకు నాలుగైదు వారాల నుంచి పేపర్‌తో బొమ్మలు చెయ్యడం నేర్పిస్తున్నాం కదా. అవి ఎలా వున్నాయి? చదివి చెయ్యగలుగుతున్నారనుకుంటున్నాం. ఇలాంటివి మీకేమైనా తెలిస్తే మాకు రాసి పంపండి. ఎంచక్కా మీ పేరు, తరగతి, ఊరుతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: **పేపర్ బొమ్మలు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాదు. ❋

సజీవ సమాధులు



పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ

చల్లటి గాలి వీస్తోంది.

ముర్రేడు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.

వాగుకు ఇరువైపులా మైదానం లాంటి ప్రదేశాలు, తోటలు విస్తారంగా ఉన్నాయి. సమీప ప్రాంతాల్లో పశువులను మేపడానికి కాపరులు మాత్రం తిరుగుతుంటారు.

కొత్తగూడెం పట్టణానికి దూరంగా వున్న ముర్రేడువాగు ప్రాంతం ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటుంది. పరిసర ప్రాంత తోటల్లో కార్తీక మాసంలో సమారాధనల కోసం వస్తుంటారు. ఇతర సమయాల్లో ఆ ప్రాంతంలో మనుష్య సంచారం తక్కువ వుంటుంది.

పరీవాహక ప్రాంతానికి కాస్తదూరంలో శ్మశానం ఉంది.

ఆ సమీప నివాస గ్రామాలలో ఎవరు చనిపోయినా అక్కడికే తీసుకువచ్చి దహనం చేస్తుంటారు. దహన సంస్కారం పూర్తయిన తర్వాత వాగులో స్నానాలు చేస్తుంటారు.

శ్మశానంలా వినియోగిస్తున్న ఆ ప్రాంతాన్ని ఆనుకుని యాభై సెంట్లలో వివిధ రకాల మొక్కలతో స్థలం ఉంది.

ఆ స్థలంలో ఉదయం నుండి అలంకరణలు చేస్తున్నారు.

పదిమంది కూలీలు ఆ ప్రాంతానికి వచ్చి పరిసరాలను శుభ్రం చేసి అందంగా తయారుచేశారు. ఇద్దరు మేస్త్రీలు, నలుగురు కూలీలు సమాధులు నిర్మించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇందుకు అవసరమైన సిమ్మెంటు, ఇటుక, ఇసుక వంటి సామాగ్రిని తీసుకుని ఆ పక్కన వరుసగా పేర్చారు.

పది గంటల సమయం.

ఎండ ఎక్కువగా ఉన్నప్పటికీ చల్లని గాలి వీస్తుండటం వల్ల అక్కడి వారు ఇబ్బంది లేకుండా ఉన్నారు.

"ముహూర్తానికి ఇంకా అరగంట ఉంది!" అక్కడ ఉన్నవారిలో పూజారి తనలో తాను మాట్లాడుకున్నట్లుగా అన్నాడు.

అక్కడి వారు ఏమీ సమాధానం చెప్పలేదు.

"సింగ్‌గారు టైమింగ్సు చక్కగా పాటిస్తారు. అనుకున్న సమయానికి వచ్చేస్తారు!" పక్కనున్న వ్యక్తి అన్నాడు.

మిగిలినవారు ఎవరి పనుల్లో వారు ఉన్నారు.

మేస్త్రీలు ఇద్దరూ అప్పటికే తవ్విన రెండు గోతుల్లో సమాధులు నిర్మించడానికి పని ప్రారంభించారు. కూలీలు అందిస్తున్న ఇటుకలను పేర్చి సగం వరకూ నిర్మించి వదిలిపెట్టారు.

ఇంతలో జీపు వస్తున్న శబ్దం విన్పించింది.

"సింగ్‌గారు వచ్చేశారు..." ఎవరో అన్నాడు.

పనులు చేస్తున్న వారంతా లేచి నిలబడ్డారు.

జీపు కొంతదూరం వచ్చి ఇసుకవల్ల ముందుకు కదలలేక ఆగిపోయింది. జీపులోంచి ఇద్దరు వృద్ధులైన భార్యాభర్తలు దిగారు. ఇసుకలో నడుచుకుంటూ వచ్చి స్మశానం సమీపంలో సమాధుల వద్దకు వచ్చారు. వారిని చూసి పనులు ఆపి నిలుచున్న కూలీలంతా నమస్కారాలు చేశారు.

ఉపేందర్‌సింగ్, లక్ష్మీబాయి దంపతులు వారికి ప్రతి నమస్కారం చేశారు. వృద్ధాప్యం మీద పడినా వారి కళ్ళల్లో ఒకలాంటి మెరుపు కనిపిస్తోంది.

"అయ్యా! పని ప్రారంభిద్దామా?" పూజారి దగ్గరికి వచ్చి వినయంగా అడిగాడు.

సరే అంటూ వారు సమాధుల ముందు కూర్చున్నారు.

పూజారి మంత్రాలను చదువుతూ వారిచేత చదివించాడు. కూలీల్లో ఒక వ్యక్తి వచ్చి కత్తెరను అందించాడు. ఉపేందర్‌సింగ్ తలపాగాను తొలగించి జుత్తులో ఒక పాయను కత్తిరించాడు. భార్యతలలో కూడా శిరోజాలను కత్తిరించాడు. అసంపూర్తిగా నిర్మించిన రెండు సమాధులలో వాటిని వేయించారు.

తర్వాత పూజారి చెప్పిన ప్రకారం శిరోజాలకు దహన సంస్కారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కర్మకాండకు అవసరమైన సామగ్రిని రప్పించి అందుకు సంబంధించిన మంత్రాలను ఉచ్ఛరించారు.

పని పూర్తయిన తర్వాత అక్కడున్న కూలీలు అసంపూర్తిగా వదిలిపెట్టిన రెండు సమాధుల నిర్మాణాన్ని పూర్తి చేశారు. సిమెంటుతో అందంగా తీర్చిదిద్దారు. ఆ పని పూర్తి అయ్యేంత వరకూ సింగు దంపతులు ఆ ప్రాంతంలోనే గడిపారు. వెంటవెంటనే నిర్మాణం పూర్తి చేస్తామని పనులకు ఒప్పుకున్న మేస్త్రీలు, కూలీలు సమాధుల ఆకారాన్ని తీసుకువచ్చారు. ఒకేసారి చనిపోయిన భార్యాభర్తల సమాధులుగా రెండూ ఒకేలా నిర్మించారు.

ముర్రేడు వాగు నుంచి వస్తున్న చల్లని గాలి అక్కడున్న వారి మనసులకు ఎంతో హాయిని కలిగిస్తోంది. సమాధుల నిర్మాణం పూర్తయిన వెంటనే జీపులోంచి తీసుకుని వచ్చిన ఫుడ్ టికెట్లను అందరికీ పంపిణీ చేశారు.

అంతపనీ పూర్తయ్యేసరికి సాయంత్రం నాలుగు గంటలైంది.

''అయ్యా! ఇంకా పేర్లు మాత్రం రాయించవలసి ఉంది!'' వని చేసిన మేస్త్రీ ఉపేందర్‌సింగ్‌తో చెప్పాడు.

"ఆర్టిస్టు రాలేదా?"

ప్రశ్న పూర్తికాకముందే రంగు డబ్బాలతో ఆర్టిస్టు అక్కడికి వచ్చాడు! సమాధులపైన రాయవలసిన పేర్లున్న కాగితాన్ని సింగ్ అందజేశాడు.

అక్షరాలు, సైన్ బోర్డులు రాయడంలో ఎంతో అనుభవం ఉన్న ఆర్టిస్టు అరగంటలో రెండు సమాధులపైన పేర్లు రాయడం పూర్తి చేశాడు. పేర్లు ముందు ఎవరి పేరు ముందు వారు పుట్టిన తేదీ రాశాడు. మరణించిన తేదీ వద్ద ఖాళీ వదిలిపెట్టాడు.

అందంగా తయారైన సమాధులను చూసి సింగ్ దంపతులు ఎంతో ఆనందపడ్డారు. వృద్ధ దంపతుల ఆనందం అక్కడున్న వారికి అదోలాంటి సంతృప్తిని కలిగించింది.

ఆ రెండు సమాధుల్లో ఒక దానిపై ఉపేందర్‌సింగ్ అని, మరో దానిపై లక్ష్మీబాయి అనే పేర్లు అందంగా చెక్కబడి ఉన్నాయి. తమ పేర్లను చూసుకుని ఆ దంపతులు మురిసిపోయారు.

* * *

ఖమ్మం జిల్లా కొత్తగూడెం గ్రామానికి చెందిన ఉపేందర్‌సింగ్, లక్ష్మీబాయి దంపతులు మానవసేవే మాధవ సేవగా భావించి జీవితాన్ని సార్థకం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. గత ముప్పయి సంవత్సరాలుగా అదే ప్రాంతంలో ఉంటున్న వారు తమ శరీరాలు ఇతరులకు ఉపయోగపడాలని నిర్ణయించుకున్నారు.

కొత్తగూడెంలో ఎన్నో ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతున్న ఉపేందర్‌సింగ్ సిక్కుమతాన్ని స్వీకరించి ఆ ప్రాంతంలోనే ఉంటున్నారు. గుంటి ఉపేందర్‌గా ఉన్న ఆయన చిన్నతనంలోనే గురుద్వారాలో కొంతమంది ఉపన్యాసాలకు ప్రభావితుడు అయిపోయాడు. తర్వాత ఆ మతాన్ని స్వీకరించి తన పేరు వెనుక సింగ్‌ను చేర్చుకున్నాడు. పంజాబీల వస్త్రధారణ అలంకరణ చేయడంతో చూసిన వారంతా అతడ్ని పంజాబీగానే భావిస్తుంటారు. అతను కూడా తాను పంజాబ్ సిక్కుగానే చెప్పుకుంటాడు.

తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులు

(మిగతా 17వ పేజీలో)

జీవిత సూత్రం...

లక్ష్మి

బతుకంతా సాఫీగా సాగిపోదానికి.. జీవితం సిమెంటు రోడ్డు కాదు! ఎత్తు పల్లాలూ ఎగుడూ దిగుళ్ళుంటాయ్!

కాలుజారి పడిపోయేందుకు గోతులూ ఉంటాయ్!

ఇవి కవిగారి పలుకులు కావు. మా కనకవల్లి కూతలు. ఏడో తరగతి చదువుతోంది. కవిత్వం రాయాలనే సంకల్పం ఆ పిల్లని సతమతం చేస్తోంది.

కొన్ని పదాలు పోగు చేసి పొయిట్రీ చేద్దామనే తాపత్రయం మంచిదే! ఎందుక్కాదనాలి?

రోతగా కనిపించే నేటి గొంగళిపురుగు-

రేపు అందమైన సీతాకోక చిలకవుతుంది!

అవునుగదా! కనకవల్లి అల్లిన అంతంత మాత్రపు పదాల్లో నాకు నరసింహం గారి జీవితం కనిపించింది. అది మీకు చెప్పాలనే ప్రయత్నమే ఇది..

నరసింహంగారు అతి సాధారణమైన కుటుంబంలో పుట్టేరు. చిన్నతనంలోనే తండ్రిని పోగొట్టుకున్నారు. అంచేత తల్లి రెక్కల కష్టమ్మీద నరసింహం గారు పెరిగి పెద్దలయ్యేరు!

ఆ తల్లి అప్పడాలూ, వడియాలూ తయారు చేసి - వాటిమీద వచ్చే ఆదాయంతో నరసింహంగార్ని చదివించింది!

నరసింహం గారి చేతికి డిగ్రీ రాగానే -

పై చదువుల మాటేమిటి తల్లీ అని అడిగేరు!

నా వల్లకాదు కన్నా అని ఆ తల్లి కన్నీరే సమాధానం చెప్పింది. నరసింహంగారు ఆ చదువుతోనే తృప్తిపడి - ఉద్యోగాన్వేషణలో చెప్పులరిగేలా తిరిగేరు!

అప్పుడు-

సరిగ్గా అప్పుడే - కాలం చేసిన కన్న తండ్రి తాలూకు ఆప్తమిత్రుడు నరసింహంగారిని ఆదుకున్నాడు!

నీకేం ఫర్లేదని ధైర్యం చెప్పేడు. తాను పని చేసే డిపార్టుమెంటులోనే గుమాస్తాగా ఉద్యోగం వేయించి పుణ్యం కట్టుకున్నాడు!

ఆ విధంగా-

నరసింహంగారు చిరుద్యోగిగా...

తన ఉద్యోగ పర్వాన్ని ప్రారంభించేరు!

అప్పుడు కూడా ఆ తల్లి కన్నీరే పెట్టుకుంది. కాకపోతే ఆ కన్నీటిని ఆనంద భాష్పాలంటారని నరసింహం గారితో చెప్పింది!

నరసింహం గారిని ఒక యింటివాడ్ని చేసి మళ్ళీ కన్నీరు పెట్టుకుంది. ఆనందభాష్పాలే కదా అని తల్లిని అడిగేరు నరసింహం!

అవునో కాదో చెప్పకుండానే ఆవిడ కన్నుమూసింది!

మరో అయిదేళ్ళకి రిటైరయ్యే నరసింహానికి ఆఫీసరు పదవి లభించింది. డిపార్టుమెంటు వారు కారు యిచ్చేరు. ఇంటి పనులకు నౌకర్లను యిచ్చేరు. ఈ వైభవంతో ఆయన అయిదేళ్ళు వెలిగిపోయేరు!

నరసింహంగారు ఆఫీసరైన తర్వాత ఆయన మాటతీరు మారింది. ఆయన జీవనవిధానం బాగా మారింది.!

ఆయన ఇంటో వుంటే -

ఇంటిల్లిపాదీ వణికిపోయేవారు!

ఆఫీసులో వుంటే -

ఆఫీసు సిబ్బంది మొత్తం గజగజలాడేవారు!

ఇంటా బయటా ఛండశాసనుడనే పేరు తెచ్చుకున్నారు. నాన్నగారు కేంపు పేరుమీద ఎప్పుడు బయటకెళ్ళి పోతారా అని పిల్లలు ఆశతో ఎదురు చూసేవారు!

బొత్తిగా మిలట్రీ మనిషల్లె ప్రవర్తించేవారు!

పిల్లల్ని దగ్గిరకు తీసుకుంటే అలుసైపోతాననే భయంతో - వాళ్ళని సాధ్యమైనంత దూరంగా వుంచేవారు. నాన్నగారితో మాటాడాలంటేనే భయపడే పిల్లలు ఆ తండ్రితో చనువుగా ఎట్లా వుండగలరు?

ఈ నేపథ్యంలో శ్రీవారు రిటైరైన తర్వాత ఆ ఇంటి వాతావరణం ఆశ్చర్యకరంగా మారిపోయింది. నిన్నమొన్నటి వరకు - సింహమ్ముందు చిట్టెలుకల మాదిరి ప్రవర్తించిన పిల్లలు ఇవాళ తలలెగరేస్తున్నారు!

తండ్రి గారు ఇంట్లో వున్నారని తెలిసి కూడా టేపు రికార్డర్లు ఆన్ చేస్తున్నారు. ఇంగ్లీషు పాటల్తో ఇల్లు హోరెత్తిస్తున్నారు!

వార్తల కోసం టీవీ దగ్గిర కూచుంటే - తన పర్మిషన్ లేకుండానే ఛానల్సు మార్చేస్తున్నారు. వాళ్ళకిష్టమైన ఛానల్సు పెట్టుకుని - కుస్తీపోటీలూ... అల్లరి గంతుల్తో ఇంటిని చేపల బజారు చేస్తున్నారు!

ఏమిటీగోల అని గద్దిస్తే - గోడవేపు తిరిగి వియ్ లైకిట్ అని సమాధానం చెబుతున్నారు!

వేళకి కాఫీ దొరకడం లేదు. వేళకి భోజనం లేదు. ప్రతిదీ అడగవలసి వస్తోంది. 'సుభద్రా కాఫీ' అని భార్యకు ఆర్డరువేస్తే - తన ఆర్డర్ని ఆఫ్టరాల్ చేస్తోంది!

పెద్దవాడికి ఆఫీసు టైమవుతోంది. వాడు ఆఫీసుకి వెళ్ళేక తాగుదుర్లేండి - అని భార్య సైతం తనని నిర్లక్ష్యం చేస్తోంది! ఎంత అవమానం!

ఆ రాత్రి నరసింహంగారికి నిద్రపట్టలేదు. అవమాన భారంతో నిద్రకూడా దూరమైంది. నిద్రరాకపోయినా కళ్ళు మూసుకున్నాడు!

సగం రాత్రివేళ తన పాదాల్ని ఎవరో తాకినట్టు కాగా కళ్ళు విప్పి చూసేడు. తన పాదాల దగ్గిర సుభద్ర కనిపించింది. సుభద్రా... అన్నాడు. ఏదో చెప్పబోయేడు. ఆ అవకాశం యివ్వకుండా సుభద్ర మాటాడుతోంది...

"క్షమించండి. మనం రేపోమాపో రాలిపోయే పండుటాకులం. పిల్లలే మనకి ఆధారం. మనిద్దర్లో ముందుగా ఎవరు రాలిపోతారో తెలీదు. నేను మీ కంటే ముందే కన్నుమూస్తే అంతకంటే అదృష్టం ఏం కావాలి? నా ఖర్మకాలి... నా కంటే ముందు మీరే తొందరపడితే నేను వీళ్ళ సంరక్షణలోనే బతకాలి కదా! ఎందుకైనా మంచిదని కన్నబిడ్డల్ని మంచి చేసుకునే ప్రయత్నంలో మిమ్మల్ని నిర్లక్ష్యం చేసిన మాట నిజమే. తప్పయితే మన్నించండి."

ఎన్నో జీవిత సత్యాలు తెలిసిన మగమారాజు నరసింహంగారు, ఎంతో విలువైన సత్యం ఆ క్షణమే తన భార్య ద్వారా తెలుసుకున్నాడు. తన ఇల్లాలికున్న ఈ పాటి ఇంగిత జ్ఞానం తనకు లేకపోయినందుకు - సిగ్గుపడ్డాడు తొలిసారి!

నువ్వద్ది

"కులమంటేందనుకున్నరు మరి...?"

కాలువ మల్లయ్య

"ఇగో వాయ్...! హైదరాబాద్‌ల మీ కులపోల్ల మీటింగున్నదట గద....! గా మీటింగుకు పోతున్నవా...? లేదా...? నువ్వెందుకు పోవుగని...! తప్పకుండ పోతవు... గిక్కడ మీ కులపోల్ల మీటింగులు పెట్టేది నువ్వేనైతివి... ఇగ గక్కడికి పోవా ఏంది...? పెట్టుండ్రి.... పెట్టుండ్రి.... జోరుదారుగ పెట్టుండ్రి మీటింగులు.... నాకు తెలువకడుగుతగని కుల మీటింగులు వెట్టి ఏం జేత్తరోయ్...?"

అన్నడు కారెడ్డంగ రాంరెడ్డి...

గామాటలు చిర్రుమన్నయి సురేందర్‌కు... కని కోపాన్నాపుకున్నడు... "ప్రశ్నలు నువ్వే వేత్తివి... జవాబులు నువ్వే చెప్పితివి.... ఇగ నన్నేంచెప్పుమంటవో చెప్పు... మనం పేర్లల్ల కులంపేరు పెట్టుకోవచ్చు... కులం మీటింగులకు పోవచ్చు... కని వేరేటోల్లు మాత్తరం పోవద్దు... అంతేకద....! బలువుకాంది భుజానేసుకొని తిరుగాలన్నట్టున్నయి నీ మాటలు...."

అన్నడు సురేందర్... రాంరెడ్డి మొకం మాడ్చుకున్నడు... "గిప్పుడెందుకు కులాల మీటింగులకు పోతున్నరన్న మాట నిజమే కని గీ కాలంల కులాల పేరుమీద గట్ల జేసుడు అవసరమేనంటవానోయ్ సురేందర్... ఎనుకట కులాలెందుకు పుట్టినయో కాని గిప్పుడవ్వి ఇంకింతెక్కువవుడు మంచిగనిపిత్తలేదు..." అన్నడు భుజాలు తడుముకున్నట్టు శర్మ....

"శర్మా...! ముడ్డినాది గాకుంటె సాలు పట్నం దాకా దేకుమన్నడట ఎనుకటికెవడో..? గట్లున్నయి నీ మాటలు ఇంతకాలం కులంతోనచ్చే పెద్దిరుకం, సౌకర్యాలు, ఆస్తులు, అంతస్తులు, అధికారాలు అన్ని అనుభవించినట్లే గిప్పుడు గిదేంది గదేందని తీర్నాలు తీత్తుంటె గమ్మతనిపిత్తంది.. ఇతర్లు గూడ తెలివికచ్చె వారకు గీ కులాల మీటింగులెందుకు గవ్వెందుకని దీర్ఘాలు తీత్తండ్రు... మల్ల ఎవ్వలకాల్లు పెట్టుకుంటనే... అవు మరి... కులాలసలేవద్దు... కాని ఉన్న విధానాన్ని గిట్లనే ఉంచి కులాలు వద్దంటే సరిపోతదా చెప్పండ్రి..." అన్నడు మైసయ్య కోపంగ....

"అరెబై... గిండ్ల కోపాలెందుకు...? తాపాలెందుకు...? ఏదో అట్ల మాట్లాడకుంటున్నము. ఇంతకు గీ కులాలెట్ల పుట్టినయంటారు..?"

"కొంటెన కానోలె నువ్వొగనివి... నడుమాటేత్తవు... గిప్పుడు రామాయణాలు, మహాభారతాలు, గీతలు తిరగయ్యమంటవానోయ్ లక్ష్మణ్... చాతుర్వర్ణం మయాసృష్ట్వా గుణకర్మ విభాగః అన్లేదా కృష్ణపరమాత్ముడు..."

"అదో వాదం గావచ్చు...కాని వృత్తులను బట్టి కులాలు పుట్టాయని ఇంకో వాదముంది... ఏదైతేంది పట్టు... గివ్వయితే ఏ రాయయితేంది తల పలుగ్గొట్టుకునుటాకన్నట్టే తయారయినయి..."

"నరే... గప్పుడు కులాలెట్ల పుట్టినా గవ్వీట్నే పట్టుకొని గిప్పుడు వేలాడుడెందుకు...? గుణకర్మలను బట్టి కులాలని గప్పుడెప్పుడో శ్రీకృష్ణుడన్నాడే అనుకుందాం... మరి గా గుణకర్మలు ఇంకా గట్లనే ఉన్నయా? పోనీ వృత్తులను, చేసే పనులను బట్టే కులాలనుకుందాం... గిప్పుడెవ్వలు కచ్చితంగా కులవృత్తుల మీద బతుకుతండ్రు... అయినాగని కులాలింక ఉండుడెందుకు...?"

"గివ్వుండకుంటె సానమందికి నష్టం... ముఖ్యంగా రాజకీయ నాయకులకు.... వాళ్ళు ఈ కుంపట్లు ఆరకుండ కోశిశ్ చేస్తనే ఉంటరు..."

"ఏదేమైనా మన దేశాన్ని మొదట్నుంచి పట్టి పీడిస్తున్న సమస్య కులం... అండ్ల అంటరాని తనమనేదోటి... ఇదయితే జాతికి తలవంపులు తెచ్చేది... ఇంతకాలంగ ముట్టుడు గూడ పూర్తిగా పోకపాయె..."

"గంత పెద్ద పెద్ద మాటలెందుకోయ్ మైసయ్య...! కులాలను బట్టి ఓట్లు, నోట్లు... గౌరవాలు... హీనంగా చూసుడు... గిసోంటియన్ని ఒక్క మన దేశంలనే ఉన్నయనుకుంట... పోనియ్యి... వృత్తులను బట్టి కులాలనుకుంటే పని చేసే కులాలోల్లను తక్కువగా చూసుడెందుకు...? వాళ్ళ మీద కించపరిచే సామెతులు కూడా తయారుజేసిరి.. గింత గోరం గుంటదా ఎక్క న్నన్న...? గందుకే మన దేశం ఎనుకబడుందేమో...?"

"వెనుకబడుందో, ముందుకుపెయిందో తర్వాతి సంగతికని మన దేశంల రాజకీయాలన్ని గూడ కులాలు, మతాల సుట్టే తిరుగవట్టె... అన్ని రకాల ఉత్పత్తులు చేసెటోడు తక్కువగా చూడబడితె ఇగ మోక్షమెక్కడిది...? పనికి విలువుంటె పనిజేసెటోనికి గవురవముంటె మన దేశం నుంచి కులాలెప్పుడో పోయేటియేమో...!"

"అబ్బనీయవ్వ... భలే చెప్పినవోయ్ వెంకటి... ఉండుండి ఒక్కసారే మస్తు మాట్లాడ్తివి... గీ మాటలల్ల మస్తు మతలబుంది..."

"మతులావుందని ధిల్లగి చేసి తేలిక చెయ్యకు... గిండ్ల మస్తు లోతైన అరుతముంది. ఉన్నదంత గిండ్లనే ఉందెరికేనా..." అన్నడు సురేందర్..

"ఇగో.. మనం చదువుకున్నప్పుడు... అంటే గా ఇరువై ఇరవయైదేండ్ల కింద కులాంతర వివాహం చేసుకుంటే గదో ఆదర్శమనిపించేది.. మరి గిప్పుడో...? కులాలుగా ఇంకింత కుంచించుకపోతున్నమనిపిస్తుంది.."

"అవుమరి... సదువు పెరిగింది గద... సదువు పెరిగినకొద్ది లంగతనం పెరిగింది... సదువులు పెరిగినంక కులాలు పెరుగుడు గోరంగదా...! గిప్పుడు కులంబలం అనవట్రి... ఇంకేదేదో ఆనవట్రి..."

"వీరేశం...! నీకు గీ సదువుల మీద సదభిప్రాయం లేదని మాకెరికే... శాస్త్రీయ సదువుగావన్నంటవు గదా...!"

"తన పిల్లగాండ్లను మంచిబల్లల్ల సదివించుకుంటనే గీ సదువులు మాకొద్దు అనే గిసోంటోల్లున్నరు... గీ సదువులు సదివి పైకచ్చినోల్లే గిట్లనుడేందో అర్థం గాదు..."

"గీ చదువులే గిట్ల మాట్లాడే ససంత్రాన్ని గూడ ఇచ్చినయన్న సంగతిని మరిసిపోవద్దు...."

"అరరె... నా మీది కెగవడవడ్తిరేంది....? నేనన్నది గా శాస్త్రీయ సదువుల గురించికాదు...సదువులు వివేకాన్ని కలిగించాలని నేనంటున్న.. సదువుకున్నోల్లు పెరిగినంక కులాలు పెరిగెనని నా బాధ..." అన్నడు వీరేశలింగం..

గాల్లంత తలాతోక లేకుంట ఏందేందో మాట్లాడుకుంటుండ్రు... మాట్లాడుకుంట మాట్లాడుకుంట మల్లచ్చి కులం దగ్గర్నే ఆగుతండ్రు...

గప్పుడే గుణగుణ నడ్సుకుంట గక్కడికచ్చిండు రాజమల్లు..

"ఏంది.. బైస్ జోరుదారుగానే ఐతున్నట్టుంది గద...!" అన్నడు...

"ఏదో అట్ల మాట్లాడ్తన్నం... నువ్వచ్చినవు గద... ఇగ గిదెక్కడికి పోతదో...?" అన్నడు లక్ష్మణ్.

"అంటె నేనేమన్న జూట మాట్లాడ్తనా

ఏంది...?"

'నువ్వు నిజాలు మాట్లాడ్తవు గద... మరి గా నిజాలు చేదుగుండదూ...? గవ్వి కొందరికి గిట్టయి... ఎంత నువ్వద్దయినా గదానికి కొంచెమంత అవద్దం జోడిత్తె గదానికున్న చేదువోతది – కారప్పూస కరకరలాడన్నంటె శనిగపిండిల ముత్తెమంత బియ్యప్పిండి కలుపాలె గద...! మన పూర్వీకులు గూడ అప్పుడప్పుడు బొంకచ్చన్నరు గద...! నువ్వేమో ఆర్ఫార్గ నువ్వద్దులే మాట్లాడ్తివి.. గట్లయితెట్ల మరి..?" అన్నడు రాంరెడ్డి.

గా మాటలకు నవ్వి ఊకున్నడు రాజమల్లు...

"ఇగో... గీ రాజకీయాలు, కుల రాజకీయాలు ఎక్కడిదాకచ్చినయంటె మా కులపోల్లకు ఇన్ని సీట్లు, మావోల్లకు గిన్ని సీట్లు అనేదాకచ్చినయి... ఓట్లు సేతిల పట్టుకోని బెదిరిచ్చుడు గావట్టె.. ఇంకొందరేమో మా ఓట్లు మాకే వేసుకుంటం అనవట్రి... సిద్ధాంతం, గిద్ధాంతం అన్ని మంట్లె కల్సి కులాలే మిగిలినట్టు గావట్టె..."

"బలహీన కులాలల్ల చైతన్యం ఈ నడుమనే వచ్చింది...గా చైతన్యం చూసి ఇదువరకు కులాల మీద సాగించుకున్నోల్లు మొత్తుకుంటం(డ్రు... ఇంతకాలంగా జరిగింది మాత్రమేంది...? కుల రాజకీయాలు కాదా...? అంటే కొందరి కులరాజకీయాలైతేనేమో గది గొప్ప... అందరు గట్లనే జేత్తె గదేమో కులరాజకీయం... అందరు గట్లనే చేసిం(డ్రనుకో కులాలన్ని యాష్టకచ్చి ఉరికి పోతయి.. కులాలతోనే కులాలను మాయంజేసుడన్న మాట..."

సురేందర్ మాటలు కిందిమీదనిపిచ్చినయి కొందరికి...

"ఏమోనే...! కులాలైతే రోజురోజుకు విశ్వరూపం దాల్చినట్టనిపిస్తున్నయి...కొందరేమో కులమ(ని... కొందరేమో వర్గమ(ని... మన దేశంలనయితే కులభావన లేనివర్గం, వర్గభావనలేని కులం గెలుసుడు కష్టం... గివ్వి రొండీట్ని జోడిస్తె గప్పుడు మంచి ఫలితాలత్తయి..."

"అంటే అంబేద్కర్ను, మార్క్స్ను జోడియ్యన్నంట మైసయ్య...?"

"మరి నువ్వేమంటవే రాజమల్లన్న...? రిజర్వేషన్లనిరి... ఇంకేదో అనిరి..."

"ఏమనుటానికేముంది...? నిజం జెప్పుతె నిష్టూరంగుంటదని మీరే అన్నరు గద..! గా రిజర్వేషన్ల గురించి లొల్లెందుకు చెప్పుం(డ్రి.... కులాలేమో ఉండాలె, రిజర్వేషన్లు ఉండద్దంటె కలువది... కులం పేరు మీది అంతరాలను కొంచెమన్న తగ్గించటానికి గివ్వి పెట్టిం(డ్రు... కులాలున్నంత వరకు గవ్వుంటయి.. కులాలు కులాలని వాటి సుట్టే అన్ని తింపుడు కంటె కులాలే వద్దని అందరు మొత్తుకుంటే మంచిది... కులాలు పోయెటట్టు చెయ్యన్నంటె సాన జెయ్యాలె... మరి వేలాది ఏండ్ల నుంచి రాజకీయంగ, ఆర్థికంగ, సామాజికంగ వెనుకబడుతున్న కులాలోల్లు అన్నిట్ల ముందుకు రావాలె... గదెట్ల సాధ్యమైతది...? కొంతకాలమైన వాళ్ళ రాజ్యం చెయ్యాలె... అంటె ఇన్నొద్దులు అధికారానికి దూరమున్నోల్లు రాజ్యాధికారానికి రావాలె... పనిజేసెటోనికి విలువ రావాలె... బ్రోకర్లు, విశ్రాంతిగుండెటోల్లు కోట్లు సంపాయిత్తె పనిజేసెటోల్లు గట్లనే ఉంటెట్లు...? గందుకోసం పనిని గౌరవించే సమాజమత్తె మెల్లెమెల్లగ కులాలవ్వే పోతయి..." అన్నడు రాజమల్లు. ❖

సజీవ సమాధులు

(14వ పేజీ తరువాయి)

కరిగిపోవడం, ముందూ వెనుకా ఎవరూ లేకపోవడంతో బతకడానికి కాంట్రాక్టర్‌గా మారాడు. మొదట్లో కొత్తగూడెంలో చిన్నచిన్న పనులు చేపడుతూ పేరు తెచ్చుకున్నాడు. కొన్ని ప్రైవేటు పనులు కూడా సమర్థవంతంగా చేయడంతో మంచి కాంట్రాక్టరుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. తర్వాత మరి వెనక్కి తిరిగి చూడలేదు. కుటుంబ పోషణతో బాటు ఆర్థికంగా వెసులుబాటు రావడంతో తన కార్యక్రమాలను విస్తృతం చేశాడు. అందరి ప్రశంసలను పొందాడు.

ముగ్గురు పిల్లలు కలిగి వారు జీవితంలో స్థిరపడి ఎవరి బతుకులు వారు బతుకుతున్న పరిస్థితుల్లో ఉపేందర్‌సింగ్ ఆలోచనలు మారాయి.

వృద్ధాప్యానికి చేరువవుతున్న సమయంలో అతని ఆలోచనలు ఆధ్యాత్మికత వైపు మళ్ళాయి. నిత్యం పూజలు, ప్రార్థనలతో గడిపేవాడు. అతని భార్య లక్ష్మీబాయి కూడా భర్త మాట జవదాటని ఇల్లాలుగా ఉండటంతో ఆమె కూడా ఆ కార్యక్రమాల్లో పాలు పంచుకునేది.

పత్రికల్లో ఒకసారి శరీరదానం గురించి ఉపేందర్ సింగ్ చదివాడు. అంతవరకూ అన్ని దానాలు గురించి విన్నప్పటికీ ఈ విషయం అతనికి కొత్తగా అనిపించింది. హిందూ ధర్మం ప్రకారం ఎవరైనా మృతి చెందినట్లయితే శరీరాన్ని దహనం చేస్తారు. ఆ దహనం చేయడం వల్ల కుటుంబ సభ్యులకు మాత్రం సంతృప్తి కలుగుతుంది. అయితే మరణానంతరం కూడా శరీరం అందులో ముఖ్యమైన భాగాలు ఇతరులకు ఉపయోగపడితే ఎంతో బాగుంటుందని పత్రికల్లో వచ్చిన వ్యాసంలో వివరించారు.

వ్యాసం చదివిన తర్వాత ఉపేందర్‌సింగ్ మనసు మారిపోయింది. అటువంటి దానం తమ దంపతులు ఎందుకు చేయకూడదు అనిపించింది. శరీరంలో కళ్ళు, కిడ్నీలు వంటి ఎన్నో ముఖ్యమైన భాగాలు అవి అవసరమైన ఇతరులకు ఉపయోగపడితే మనం బతికి ఉన్నట్లేనని అనిపించింది. భౌతికంగా శరీరం లేకపోయినా శరీర భాగాల ద్వారా ఇతరుల నుంచి ఇంకా జీవించవచ్చునని ఉపేందర్‌సింగ్ భావించాడు.

తన ఆలోచనలు భార్య లక్ష్మీబాయికి చెప్పాడు.

భర్త మాటను ఎప్పుడూ కాదనలేని లక్ష్మీబాయి ఈ విషయాన్ని అంగీకరించింది.

ఇందుకు తగిన ఏర్పాట్లను ఆయన చేశాడు.

* * *

కొత్తగూడెం పట్టణం.

దూరంగా వున్న కాలనీలో పెద్ద ఇల్లు.

రాత్రి తొమ్మిది గంటలైంది.

ఆకాశం ప్రశాంతంగా ఉంది. వెన్నెల వెలుగులు విరజిమ్ముతోంది.

మేడపైన ఉపేందర్‌సింగ్ లక్ష్మీబాయి దంపతులు కూర్చున్నారు. వారు కూర్చున్న కుర్చీల ముందు టీపాయి ఉంది. టీపాయిపై ఈ న్యూస్‌పేపర్లు, కాగితాలు, పెన్‌స్టాండు ఉన్నాయి.

ముగ్గురు కొడుకులూ లేకపోవడంతో ఇల్లు కూడా ప్రశాంతంగా ఉంది. అయితే లక్ష్మీబాయి మనసు మాత్రం ప్రశాంతంగా లేదు. ఏదో చెప్పలేని ఆందోళన, అలజడి ఆమె మనసులో మేఘంలా ముసురుకుని వున్నాయి.

"ఏదో మాట్లాడాలన్నావు?" ఉపేందర్‌సింగ్, భార్య లక్ష్మీబాయిని అడిగాడు.

రెండు నిమిషాలు ఆమె ఏమీ మాట్లాడలేదు.

"నేను తీసుకున్న నిర్ణయం నీకు నచ్చలేదా? లేకపోతే ఇష్టం లేదా?" నెమ్మదిగా ప్రశ్నించాడు.

తర్వాత నెమ్మదిగా మాటలు కూడదీసుకుంది.

"శరీరదానం కోసం మీ ప్రతిపాదన నేను కాదనను... మృత్యువు ఎవరిని ఎప్పుడు ఎలా కబళిస్తుందో తెలీదు. మన ఇద్దరి శరీరాలను దానం చేయాలనుకున్నాము. మనలో ఎవరు ముందు పోతారో..."

ఆమె మాట పూర్తి కాలేదు. గొంతులో మెలితిరిగిన బాధ అడ్డం పడింది. అప్రయత్నంగా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"బాధ పడుతున్నావా? భయపడుతున్నావా?" ఉపేందర్‌సింగ్ మాటల్లో కూడా అదోలాంటి జీర...

"నలభై ఏళ్ళుగా కలిసి జీవిస్తున్నాం... మీ కష్టాల్లో పాలు పంచుకున్న నాకు... తోడుగా నీడగా, కొండంత అండగా ఉన్నారు... నా ప్రతి ఆలోచనలోనూ మీరే.. మీ సాహచర్యం నా జీవితానికి లభించిన గొప్పవరం.. నేను లేకుండా మీరుంటారేమో కాని మీరు లేకపోతే నేను లేను.. నా ఊపిరి మీరు..."

"ఏమిటి లక్ష్మీ! ఈ విధంగా మాట్లాడుతున్నావు?"

"అవునండీ... చావులోనూ మనం ఒకటి కావాలి... మనం లేనప్పుడు మన మాట ఎవరు వింటారో తెలీదు. బతికి ఉన్నప్పుడే మనం ఒక దగ్గర ఉండేలా చేద్దాం. మన కోసం నిర్మించబోయే సమాధులను మనమే నిర్మించుకుందాం! శరీర భాగాలను తొలగించిన మన శరీరాలను మనం నిర్మించుకున్న సమాధుల్లోనే పూడ్చి పెట్టేలా చేద్దాం!" లక్ష్మీబాయి చెప్పిన దానికి ఉపేందర్‌సింగ్ ఆమోదం తెలిపాడు.

తర్వాత భార్యాభర్తలు చాలా విషయాలు చర్చించుకున్నారు. ఎవరూ చేయని విధంగా తీసుకున్న నిర్ణయం పట్ల సాధక బాధకాలను మాట్లాడుకున్నారు.

* * *

కొత్తగూడెం వద్ద ముర్రేడు వాగు వద్ద సమాధుల నిర్మాణం పూర్తయింది.

2004 జులై 27న కాకతీయ మెడికల్ కాలేజీ అనాటమీ విభాగానికి శరీర భాగాలు ఉపయోగించవచ్చునని ఆమోదంతో రాసిన లేఖలను భార్యాభర్తలు అందజేశారు. వారు ఉపేందర్‌సింగ్ చిరునామా, ఫోను నంబర్లను తీసుకున్నారు.

ఈ ప్రయత్నం పూర్తయిన తర్వాత ఉపేందర్ సింగ్ దంపతులు సంతృప్తిగా నిద్రపోయారు. ❖

నోటి దుర్వాసన - నివారణ

నోటి దుర్వాసన అనగా నోటి నుంచి విధిగా వాసన వస్తుండటం. దీనిని అరికట్టాలంటే మొదట ఇది ఎందువలన వస్తుందో కనుగొనాలి.

డాక్టర్ పిఎల్. వసుంధర్
మాక్సిలో ఫేషియల్ సర్జన్

నోటి దుర్వాసనకు గల కారణాలు ఏమిటి?

నోటిలో బాక్టీరియా ఉండటానికి ఎన్ని మూలాలు ఉంటాయో నోటి దుర్వాసనకు అన్ని కారణాలు వుంటాయి.

కొన్ని రకాల ఆహార పదార్థాలు

మనము తినే ఆహార పదార్థాలు మన నోటి ఆరోగ్యాన్ని, నోటి వాసనను ప్రభావితం చేస్తాయి. మనము తినే వాటిలోని ఉల్లి, వెల్లుల్లి, మరి ఇతర పదార్థాలన్నీ రక్తంలో కలిసిపోయి తర్వాత ఊపిరితిత్తుల ద్వారా, శ్వాస ద్వారా బయటకు పంపబడతాయి. మన శరీరం వాటిని బయటకు పంపే వరకూ అవి మన వాసనను ప్రభావితం చేస్తాయి.

నోటిని శుభ్రంగా ఉంచుకోకపోవడం

సరిగా బ్రష్ చేసుకోకపోవడం, దంత వైద్యునితో సంప్రదించకుండా ఉండటం వలన ఆహార పదార్థాలు పంటిపై, చిగుళ్ళపై, నాలుకపై చేరి బాక్టీరియా పెరగడానికి దోహదం చేస్తాయి. దీనివలన చిగుళ్ళ వ్యాధులు, నోటి నుంచి దుర్వాసన, రుచి పాడవటం వంటివి జరుగుతాయి.

కట్టుడు పళ్ళను సరిగా శుభ్రం చేసుకొనకపోవడం

దీనివలన



కూడా తిన్న ఆహారం వాటి మీద ఉండి బాక్టీరియాకు ఆధారమవుతుంది.

చిగుళ్ళ వ్యాధులు

చిగుళ్ళ వ్యాధి ఉన్న వాళ్ళలో నోటి నుంచి చెడువాసన రావటం, చిగుళ్ళ నుంచి రక్తం రావడం, నోటి రుచి చెడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వ్యాధి వున్నవారు వెంటనే దంత వైద్యుని సంప్రదించాలి.

నోరు ఎండిపోవుట (Xerostomia)

నోటిలో లాలాజలం ఊట తగ్గిపోవడం వలన, మన నోరు దానిని తనంత తానుగా శుభ్రం చేసుకోలేదు. అందువలన ఆహార పదార్థాలు నోటిలో మిగిలిపోతాయి.

ఇది కొన్ని రకాల మందుల వలన, లాలాజల గ్రంథులకు

సంబంధించిన వ్యాధుల వలన, నోటితో అదేపనిగా గాలి పీల్చడం వలన ఇంకా ఇతర కారణాల వలన రావచ్చు.

పొగాకు, వాటి ఉత్పత్తులు

పొగాకు, సిగరెట్లు, చుట్ట, బీడి వంటి వాటి వలన పళ్ళపై మచ్చలు పడటంతో పాటు మన శరీరాన్ని వివిధ రోగాలకు ఆలంబనగా మారుస్తుంది. ఇవి దుర్వాసనను కూడా కలుగజేస్తాయి.

ఇవి తాగే వాళ్లలో చిగుళ్ళ వ్యాధులు, రుచికి సంబంధమైన వ్యాధులు కూడా ఎక్కువగా రావచ్చు.

కొన్ని శారీరక వ్యాధులు

- శ్వాసకోశ వ్యాధులు
- ముక్కుకు సంబంధించి
- కళ్ళె పడుట
- ఊపిరితిత్తులు పాడవటం
- సైనసైటిస్

  మొదలైనవి ఈ కోవలోకి వస్తాయి.
- మధుమేహ వ్యాధి
- అన్నవాహికకు సంబంధించిన వ్యాధులు
- కాలేయము, మూత్ర పిండాలకు సంబంధించిన వ్యాధులు

చికిత్స

నోటి దుర్వాసనకు చికిత్స ఈ క్రింది వానిపై ఆధారపడి ఉంటుంది.

- నోటి ఆరోగ్యం
- దుర్వాసన రావడానికి గల కారణం
- వ్యాధి తీవ్రత
- రోగి సహనం
- రోగి అభిప్రాయం

కారణం	చికిత్స
అశుభ్రమైన నోరు	దంత వైద్యుని సంప్రదించుట
చిగుళ్ళ వ్యాధి	దంతవైద్యుని లేక చిగుళ్ళకు సంబంధించిన వైద్యుని (పెరియోడాంటిస్ట్)ని సంప్రదించుట
విపరీతమైన పాచి	దంత వైద్యుని సంప్రదించుట శుభ్రముగా బ్రష్ చేసుకొనుట వైద్యుని సలహాలు పాటించుట (మౌత్‌రిన్స్, ఫ్లాసింగ్ చేయుట)

టాన్సిల్స్, ఎడినాయిడ్స్ గురించి తెలుసుకుందాం

గొంతులో నాలుకకు వెనుక భాగంలో ఇరు వైపులా ఉండే లింఫ్ గ్రంథులనే టాన్సిల్స్ అని అంటారు. ఈ టాన్సిల్స్ ముఖ్యంగా మూడు-ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో కనిపిస్తాయి. ఆ వయస్సులో ఇవి సాధారణంగానే కాస్త పెద్దగా కనిపిస్తాయి. శరీరంలో అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడంలో ఇవి కీలక పాత్ర వహిస్తాయి. అయినప్పటికీ ఇవి వ్యాధులకు గురవుతాయి. అంటే ఇన్‌ఫెక్షన్‌లకు గురవుతుంటాయి. టాన్సిల్స్ ఇన్‌ఫెక్షన్‌ను గురికావడాన్నే టాన్సిలైటిస్ అంటారు. ఈ ఇన్‌ఫెక్షన్ రెండు విధాలుగా ఉండవచ్చును. హఠాత్తుగా, తీవ్రంగా, స్వల్పకాలంలో వచ్చే ట్రాన్సిలైటిస్‌ను ఎక్యూట్ టాన్సిలైటిస్ అంటారు. సాధారణంగా ఇది తక్కువ సార్లు వచ్చి ఎక్కువ తీవ్రతను కలిగిస్తుంది. రెండోది దీర్ఘకాలికమైనదిగా వుంటుంది. దీనినే క్రానిక్ ట్రాన్సిలైటిస్‌గా పేర్కొంటారు. ఇది ఎక్కువసార్లు వచ్చి తక్కువ తీవ్రతను కలిగిస్తుంది.

సాధారణంగా టాన్సిలైటిస్‌కు ఈక్రింది లక్షణాలు కనిపిస్తాయి.

జ్వరం, తలనొప్పి, గొంతునొప్పి కంఠస్వరంలో మార్పు.

నోరు తెరచి చూస్తే... గొంతులోని టాన్సిల్స్ ఉబ్బి వుంటాయి. ఎర్రగా కనిపిస్తాయి. కొందరిలో టాన్సిల్స్‌పైన ఫస్ చేరి ఉంటుంది. ఇంతకుముందే చెప్పినట్టుగా ఎక్యూట్ టాన్సిలైటిస్ తీవ్రత ఎక్కువగా వుంటుంది. యాంటిబయాటిక్స్, నొప్పిని చంపే పెయిన్ కిల్లర్స్ వైద్యుని పర్యవేక్షణలో వాడడం ద్వారా వ్యాధిని తగ్గించవచ్చు.

ఆపరేషన్ ఎప్పుడు చేయించాలి ?

★ సాధారణంగా ఎక్యూట్ టాన్సిలైటిస్‌లో ఆపరేషన్ అవసరం రాదు. మందుల ద్వారా నయం చేయవచ్చు. క్రానిక్ లేదా దీర్ఘకాల టాన్సిలైటిస్‌లో ఆపరేషన్ అవసరమవుతుంది. అది కూడా ఈ క్రింది సందర్భాలలో అవసరమవుతుంది.

★ ఏడాది కాలంలో టాన్సిలైటిస్ లక్షణాలు మూడు నాలుగు సార్లు కన్పిస్తే టాన్సిల్స్‌కు ఆపరేషన్ అవసరమవుతుంది.

★ ఇన్‌ఫెక్షన్ వల్ల టాన్సిల్స్ బాగా పెద్దవి అయి గుటక వేయటం లేదా మింగుడు పడటం కష్టంగా వుంటే ఆపరేషన్ అవసరం అవుతుంది.

ఎడినాయిడ్స్

ముక్కు వెనుకభాగానికి గొంతుకు మధ్యగల లింఫ్‌నోడ్‌లను 'ఎడినాయిడ్స్'గా పేర్కొంటారు. ఇవి ఇన్‌ఫెక్షన్‌కు గురి అయి పెద్దవి అయితే శ్వాసక్రియకు అవరోధం కల్గిస్తాయి. అందువల్ల పిల్లలు గాలి పీల్చుకోలేరు. శ్వాసకు ఇబ్బంది పడుతుంటారు. ముక్కు బిగిసిపోవడం వల్ల గాలి ముక్కుతో కాకుండా నోటితో పీలుస్తారు. తరచు ఎడినాయిడ్స్ ఇన్‌ఫెక్షన్‌కు గురి అవుతుంటే వీటివల్ల ఎదిగే వయస్సులో పిల్లల్లో పళ్ళు ఎత్తుగా అడ్డదిడ్డంగా, వంకరటింకరగా వస్తుంటాయి.

ఎడినాయిడ్స్‌లో అసాధారణ మార్పుల వల్ల చెవులు కూడా ఇన్‌ఫెక్ట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా వుంటాయి. చెవిలో చీము కారడం మొదలు కావచ్చును. ఫలితంగా వినికిడి సన్నగిల్లుతుంది. పిల్లలు నలతగా వుంటారు. ఎదుగుదలపై ప్రభావం పడుతుంది. ఇలాంటి పరిస్థితులలో ఎడినాయిడ్‌లను ఆపరేషన్ ద్వారా తప్పనిసరిగా తొలగించవలసి వస్తుంది.

ఏది ఏమైనా పిల్లల ఆరోగ్యం విషయంలో ముఖ్యంగా టాన్సిల్స్, ఎడినాయిడ్స్ ఇన్‌ఫెక్షన్‌ల విషయంలో చాలా జాగ్రత్త వహించాలి. పిల్లలు గొంతునొప్పి అన్నా, నలతగా కనిపించినా వెంటనే వైద్యుని సంప్రదించాలి.

- డాక్టర్ కె.అశ్విని కుమార్, ఇ.ఎన్.టి., సర్జన్

డాక్టర్‌గారి అక్షరవైద్యం

నవజీవనం

రచన : డా॥ నాగినేని భాస్కరరావు;
వెల : రు. 30/-; పేజీలు : 76;
ప్రతులకు : యువభారతి కార్యాలయం,
హైదరాబాద్; శ్రీఫణిభరత్,
s/o డా॥ భాస్కరరావు, 5-91, స్టేషన్
రోడ్డు, మధిర, ఖమ్మం జిల్లా

వృత్తిరీత్యా నాగినేని భాస్కరరావుగారు డాక్టరయినప్పటికీ ప్రవృత్తి రీత్యా ఆయన ఒక నిబద్ధ రచయిత, కవి, కళాకారుడు, కుష్టునివారణా సామాజిక కార్యకర్త. "మేం", "ఆక్సిజన్", "సమాజశిల" మొ॥ కవితా సంకలనాలు వెలువరించిన ఈ కవి, నాటక కర్తగా "నవజీవనం" (పర్యావరణ పరిరక్షణ సంగీత రూపకం) రచించారు. దీనిని యువభారతివారు ప్రచురించారు. పర్యావరణం, దానిని పరిరక్షించుకోవాల్సిన గురుతరబాధ్యతల గురించి కొంతమంది ఉద్యమకార్యకర్తలుగా, మరికొందరు వ్యాసకర్తలుగా కృషిచేస్తున్నారు. అలాంటివారి కృషి ఎనలేనిదే కానీ వారందిస్తున్న చైతన్యం ఈ సమాజపు అన్ని పొరలకూ చేరడంలేదు. కొంతమంది చదువుకున్నవారి వరకే చేరుతోంది. కానీ డా॥నాగినేని భాస్కరరావు గారు ఎంచుకున్న కళాత్మకరూపం ద్వారా చెప్పడం అనే పద్ధతి ఈ సమాజపు అట్టడుగు వర్గాలవారి వరకూ చేరితీరుతుంది. కళలకున్న దృశ్యాత్మకశక్తి ఎరిగున్నవారే ఆ మార్గాన్ని ఎంచుకుంటారు. డాక్టరుగారు స్వతహాగా కళాకారులవ్వడం ఇందుకు దోహదపడివుంటుంది. రాతరూపంలో ఉన్న రచన అక్షరాస్యుల వరకే పరిమితం. కానీ ఈ "నవజీవనం" కళారూపం దాల్చడంతో నిరక్షరాస్యులను సైతం రంజింపజేస్తుంది.

ఈ రచనను దృశ్యరూపకంగా ఊహించుకుంటూ చదువుకుంటే ఎవరి ఊహకు తగ్గ నృత్యరూపకం వాళ్ళ కళ్ళకు కడుతుంది. అలా అనిపించకపోతే రచన విఫలమయినట్లే. ముఖ్యంగా నాటక, నృత్యరూపకాల అసలు ప్రయోజనం దానిని ప్రదర్శించినప్పుడే. నవజీవనం చాలా సులువుగా నృత్యరూపకంగా తయారుచేసుకోవచ్చు. నేపథ్యగానం చేసేవారిని, ఆర్కెస్ట్రాని సిద్ధంచేసుకుంటే...ఓ పదిమంది పిల్లలతో ఈ బ్యాలే ప్రదర్శించవచ్చు. ఈ నవజీవనం నృత్యరూపకం జల, వాయు కాలుష్యాలనుండి ప్రజలు తమను తాము ఎలా కాపాడుకోవాలో, అందుకు అనుసరించాల్సిన జీవనవిధానం ఏమిటో కళాత్మకంగా వివరిస్తుంది. చాలా శాస్త్రీయవిజ్ఞానానికి చెందిన అంశాలు, ముఖ్యంగా సైన్సు అనేది ప్రజలకు అందని అంశంగా ఉండిపోయింది. ఆ కొరతను కొంతలోకొంతైనా ఈ నృత్యరూపకం తీరుస్తుంది. ఉపాధ్యాయుడిని మాస్టారుగా, టీచరుగారుగా, అయ్యవారుగా మన గ్రామసీమలు సైతం గురుస్థానాన్నిచ్చింది. అందుకనే ఈ నృత్యరూపకంలో మాస్టారు పాత్రను కీలకమైన పాత్రగా మలిచారు. మాస్టారు పాత్ర వాచకం, నేపథ్యగానంలో వచ్చే గీతం, స్టేజీపై నృత్యమైన అభినయం కలిసి పర్యావరణ జాగృతిని అందిస్తుంది. "క్యారీ బ్యాగులు మానాలి- గుడ్డ సంచులను వాడాలి/ మరల వాడగల వస్తువులన్నీ మరల వాడాలి" అంటూ అత్యంత సమకాలీనాంశం అయిన క్యారీబ్యాగుల కాలుష్యం పెనుముప్పును హెచ్చరికగా చెప్పడం నేటి పర్యావరణ రక్షణోద్యమానికి అవసరం. క్యారీ బ్యాగు మన దేశ ప్రజల ఆర్థిక పరిస్థితికి, వారిపై సాగుతున్న దోపిడికి నిదర్శనం అన్నా అతిశయోక్తి కాదు. ఇటువంటి ఎన్నో సామాజికవాస్తవికతలతో ఉన్న ఈ నవజీవనం నృత్యగేయ సంగీత రూపకం నాగినేని భాస్కరరావుగారు అందించారు. తగిన కళాబృందాలు దీనిని విరివిగా ప్రదర్శించగలిగితే ఈ రచన అసలు ప్రయోజనం సిద్ధించినట్లే!

- శంకర్

అల్పాక్షరాలలో అనల్పరచన

ప్రముఖ ప్రపంచ సాహితీవేత్తల పరిచయాలను గతంలో ఎంతోమంది చేశారు. అలాకాకుండా వారి జీవితాన్ని లేదా వ్యక్తిత్వాన్ని వారి రచనల గొప్పదనాన్ని క్లుప్తంగా ఒక పేజీలో ఇమడ్చడం అసాధ్యమే అయినా దాన్ని సుసాధ్యం చేసిన ఘనత కచ్చితంగా ముక్తవరం పార్థసారధిగారికే దక్కుతుంది. అందరికీ తెలిసిన మార్క్‌ట్వైన్, చెహోవ్, మపాసా, విక్టర్‌హ్యూగో, జాక్‌లండన్, గోర్కీ లాంటి ప్రముఖులు ఇందులో వున్నారు. క్రిస్టోఫర్ కాడ్వెల్, నీషే, దిదెరో, అనతోల్ ఫ్రాన్స్, ఆస్కార్‌వైల్డ్, గొగోల్, ఇబ్సెన్ లాంటి ప్రఖ్యాతులు వున్నారు. తెలుగు వారికి అంతగా పరిచయం లేని ఎడ్వర్డు గిలియాస్, అప్టన్ సింక్లెయిర్, క్లారెన్స్ డారో, ఇటాలో కాల్వినో లాంటి ప్రముఖులు, సాహిత్యంలో ప్రవేశం లేని చార్లీచాప్లిన్, హిట్లర్ లాంటి ప్రముఖుల పరిచయాలు కూడా ఇందులో చోటుచేసుకున్నాయి. మనకు తెలిసిన ప్రముఖులైనా ఇంతకుముందు మనం గమనించని రీతిలో వారి రచనల గొప్పదనాన్ని, వారి వ్యక్తిత్వ విశేషాలను తెలియజేయడం రచయిత ప్రతిభకు తార్కాణం. కొంతమందిని వారి జీవితాల ఆధారంగా, కొంతమందిని వారి వ్యక్తిత్వాల ఆధారంగా, మరికొంతమందిని వారి రచనలపరంగా విశ్లేషించినా-చెప్పే విషయంలో కొత్తదనం, సూటిదనం ఉండడం గమనించదగ్గ విషయం. వ్యక్తిగత జీవితాన్ని, రచనా జీవితాన్ని కొన్నిసార్లు తులనాత్మకంగా అధ్యయనం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. స్వంత అభిప్రాయాలకు, అభిమానాలకు తావులేకుండా ప్రముఖుల సాహిత్య వ్యక్తిత్వాలను ఆవిష్కరించడం నిజానికి గొప్ప సర్కస్‌ఫీట్. కొంతమంది రచయితల కొటేషన్లను, వారి హాస్య ప్రయత్నాన్ని, మానసిక ప్రవృత్తిని చాలా చక్కగా వివరించగలిగారు. ఈ పరిచయాలు చదివిన తర్వాత పాఠకునికి రచయిత పట్ల ఆసక్తి, వారి రచనల పట్ల కుతూహలం కలుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పుస్తకం చదువుతుంటే గతంలో వచ్చిన 'తెలుగు వెలుగులు' లాంటి పుస్తకాలు జ్ఞాపకం రావడంలో ఆశ్చర్యమేమీ లేదు.



పగిలిన అద్దం

రచన : ముక్తవరం పార్థసారధి
ముద్రణ మరియు ప్రతులకు : హైదరాబాద్ బుక్‌ట్రస్ట్, హైదరాబాద్;
వెల : రు.20/-;
పేజీలు : 76

- కె.పి.అశోక్‌కుమార్

సింహాద్రి సరోజిని

అపురూపం ఆ మ్యూజియం





మనం ఏ నగరానికి వెళ్ళినా అక్కడ ఏవో ప్రత్యేకతలు మనకు గోచరిస్తాయి. పురాతన కట్టడాలో, పూదోటలో, ఆధునాతన కట్టడాలో చూడదగినవి ఉంటాయి. అలాంటి వాటిలో మహారాష్ట్రలోని పూనాలో ఉన్న "రాజా దినకర్ కేల్కర్ మ్యూజియం" కూడా ఒకటి. దీనిని మనం బయటి నుంచి చూసినప్పుడు ఏముందిలే అనిపిస్తుంది. కానీ లోపలికి కాలు పెట్టామంటే ఓ అద్భుత ప్రపంచంలో ఉన్న అనుభూతికి మనం లోనవుతాము. ఇందులో ఉన్న అపురూపమైన వస్తువులను ఒకే వ్యక్తి సేకరించారంటే చాలా ఆశ్చర్యం కలుగుతంది. వీటిని పూనా నివాసి అయిన పద్మశ్రీ డాక్టర్ దినకర్ గంగాధర్ కేల్కర్ ఒంటి చేత్తో సేకరించారు.

మ్యూజియంలోకి అడుగు పెట్టగానే. మనకు ముందుగా జయ విజయులు, లక్ష్మి, సీతారామలక్ష్మణుల విగ్రహాలు స్వాగతం పలుకుతాయి. 13వ శతాబ్దం, 16వ శతాబ్దం నాటి విష్ణువు విగ్రహాలు అబ్బురమన్పిస్తాయి. ఈ దిగువ అంతస్తులో ఆంగ్ల అక్షరం ఎల్ ఆకారంలో అమర్చారు. ఇక్కడ గోడలకు వివిధ రాష్ట్రాల నుంచి సేకరించిన అద్భుతమైన నగిషీలతో ఉన్న చెక్క ముఖద్వారాలను అమర్చారు. వాటిని చూసినప్పుడు మనం ఒక ఇంటి ప్రధాన ద్వారం ముందున్నామన్న భావన కలుగుతుంది. వీటిలో గిరిజనులు తమ ఇళ్ళకు అమర్చుకున్న ముఖ ద్వారాలు కూడా ఉన్నాయి. దాదాపు ప్రతి ద్వారం పైనా అనేక రకాల దేవతలు, మనుషుల బొమ్మలు, నర్తకులు, జంతువుల ఆకారాలు చెక్కి ఉన్నాయి. ఇవి నల్ల చెక్కతో నిగనిగలాడుతూ మన ముఖాన్ని అందులో చూసుకోవచ్చేమో అన్పిస్తుంది. ఈ మ్యూజియంలోని ప్రతి వస్తువునూ అత్యంత శ్రద్ధతో పరిరక్షిస్తున్నారు. కొద్దిపాటి దుమ్ము కూడా మనకు ఎక్కడా కన్పించదు.

ఇక్కడ కేరళలోని త్రిచ్చూర్ నుంచి సేకరించిన అతిపెద్ద దీపపు స్తంభం ఉంది. దీనిని 1986లో అమెరికాలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ భారత ఉత్సవాలకు పంపారు. అప్పటి భారత ప్రధాని రాజీవ్ గాంధీ దీనిని వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు. ఇందులోనే తమిళనాడు నుంచి తెచ్చిన ఐదు



తలల ఆంజనేయుని విగ్రహం ఉంది. ఈ విగ్రహానికి గరుడుడు, సింహం, కోతి, పంది, గుర్రం తలలున్నాయి. ఇక్కడ 17 రకాల కుంకుమ భరిణలు, రకరకాల అద్దాలు, బిస్కట్లు కత్తిరించుకొనే స్పూన్లు, కాటుక్కాయలు, కొయ్య, కొమ్ము, దంతంతో చేసిన దువ్వెనలు ఉన్నాయి. దువ్వెన మధ్య భాగంలో నూనె పోసి దువ్వ కుంటే జుట్టుకు దానంతటదే నూనె అవుతుంది.

ఇక మొదటి అంతస్త ప్రవేశంలో బెంగాల్ నుంచి సేకరించిన మహిషాసుర మర్ధిని స్వాగతిస్తుంది. ఇక్కడ రకరకాల వంటపాత్రలు, చెక్క, లోహపు భోషాణాలు, టెర్రకోట్ పాత్రలు, పొయ్యిలు, అనేక పాత్రలు పెట్టుకొని వంట చేసుకొనే పొయ్యి ఉన్నాయి. కాళీయ మర్దనం భొమ్మతో ఉన్న ట్రే మనల్ని తప్పక ఆకట్టుకుంటుంది.

ఈ అంతస్తులోని ఒక భాగమంతా వివిధ రకాల సంగీత వాద్యాలు ఉన్నాయి. అక్కడ అడుగు పెట్టగానే సంగీత ప్రపంచంలో మునిగిపోతాము. ఇక్కడ లెక్కకు మిక్కిలిగా వీణలు, తంబురాలు, సితార్‌లు, మృదంగాలు, తబలాలు, పూట్లు వంటివి ఉన్నాయి. వివిధ ఆకారాల్లో ఉన్న విపంచిలు అబ్బురపరుస్తాయి. ఇక్కడ పన్నాలాల్ ఘోష్ వాయించిన ఫ్లూట్, బాల గంధర్వ, కుమార గంధర్వ ఉపయోగించిన తంబురాలను చూడగలం. ఉష్ట్రపక్షి గుడ్డుతో చేసిన వీణ, మొసలి ఆకారంలో వీణ రెండు చేతులతో వాయించే రుద్రవీణవంటివి అద్భుతమన్పిస్తాయి.

అక్కడి నుంచి మనం స్పెషల్ ఎగ్జిబిషన్ గ్యాలరీ ఉన్న మూడవ అంతస్తులోకి వెళ్ళాలి. ఇక్కడ వంట పాత్రలతో తయారు చేసిన వినాయకుని బొమ్మ ఉంది. పిల్లలు ఆడుకొనే రకరకాల లోహపు రథాలు, జానపద కళా రూపాలలో ఉపయోగించే మాస్కులు ఉన్నాయి. ఒకే పొడవు, వెడల్పు ఉన్న రెండు అద్దాలను ఎదురు బొదురుగా పెడితే అందులో ప్రతిబింబాలను అనంతంగా చూడవచ్చు అనే సైన్స్ సూత్రాన్ని అనుసరించి అద్దాలను ఏర్పాటు చేశారు. ఈ అద్దాల



ముందు నిలబడితే మన నిలువెత్తు ప్రతిబింబాలను అనంతంగా చూడవచ్చు. వాటికి ముగింపు ఎక్కడో మనకు తెలియదు.

ఇక రెండవ అంతస్తులో మెట్లకు ఎదురుగా అనేక పాములు చుట్టలు చుట్టుకొని ఉన్న దంతపు సీలింగ్ కన్పిస్తుంది. అయితే ప్రస్తుతం దానిని గోడకు నిలువుగా అమర్చారు. ఇందులో 64 ముడులుంటాయి. మధ్యలో ఆదిశేషునిపై పవ్వళించిన విష్ణుమూర్తి కన్పిస్తాడు. ఆదిశేషుని తల, తోక కూడా మధ్య భాగంలోనే కన్పిస్తాయి. ఇక్కడ నేపాల్ నుంచి తెచ్చిన కాలచక్రం ఉంది.



బాజీరావ్, మస్తానీల ప్రేమకు చిహ్నంగా ఉన్న మస్తానీ మహల్‌ను పునర్నిర్మించారు. ఇందులో అప్పుడు ఉపయోగించిన తివాచీలు, దీపాలు, వాద్య పరికరాలను కూడా ఉంచారు.

బయటకు వెళ్ళేమార్గంలో ఓ చక్కటి గుర్రం బొమ్మ ఉంది. దానిని మనం ఎదురుగానూ, కుడి ఎడమల నిలబడి చూస్తే అది మననే చూస్తున్నదన్న భావం కలుగుతుంది. దీనిని కూడా ఒకసారి అంతర్జాతీయ భారత ఉత్సవాలకు పంపారు.

ఈ మ్యూజియం జీవితంలో ఒక్కసారైనా చూసి తీరాల్సినది. ఇక్కడ వాచ్‌మెన్‌గా ఉన్న షిండే స్వచ్ఛందంగా ముందుకొచ్చి (ఆయనకు తెలుగు, మరాఠీ, హిందీ, ఇంగ్లీషు భాషలు ధారాళంగా వచ్చు. ఇప్పుడు ఉర్దూ నేర్చుకుంటున్నారు) మ్యూజియంలోని విశేషాలను చూపడంతో పాటు వాటి గురించి వివరిస్తూ చక్కటి గైడ్‌గా గైడ్ చేశారు. ఈ మ్యూజియం శుక్రవారపేట లోని నాతూబాగ్‌లో ఉంది. ❖



సామాజిక ప్రయోజన

సైన్స్ సాహిత్యమే నా లక్ష్యం

సామాన్యంగా చాలా మంది 'అందరిదారి'లోనే నడుస్తుంటారు. కాని కొందరు మాత్రమే తమకంటూ ఒక 'ప్రత్యేకత'ను సృష్టించుకుంటూ, భిన్నమైన 'దారి'లో తమ ప్రత్యేక ముద్రను ఏర్పరుచుకుంటారు. అటువంటి కొందర్లో నాగసూరి వేణుగోపాల్ ఒకరు. తెలుగు సాహిత్య రంగంలో వివిధ ప్రక్రియలను స్పృశించే వారు పెక్కుమంది ఉన్నప్పటికీ సైన్స్ సాహిత్యాన్ని రాసేవారు, పాఠకులకు అందించే రచయితలు అతి అరుదుగానే కనిపిస్తారు. అటువంటి అరుదైన ప్రక్రియను చేపట్టి తెలుగు సాహిత్యాభిమానులకు సైన్స్ రచనలను శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందిస్తున్న అరుదైన రచయిత నాగసూరి వేణుగోపాల్.

చలపాక ప్రకాష్

ఈ సైన్స్ రచయిత 'ఆకాశవాణి' కేంద్రం ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఎందరో కవులు, రచయితలు, కళాకారులను పరిచయం చేస్తూ దాదాపు తెలుగు సాహిత్యరంగంలో ఇప్పుడొస్తున్న అన్ని పత్రికలలో పలు శీర్షికలు నిర్వహిస్తున్నారు.

అనంతపురం జిల్లా కొనతట్టుపల్లి గ్రామంలో 1961 ఫిబ్రవరి 20వ తేదీన గౌరమ్మ, సంజీవయ్య దంపతులకు జన్మించిన వేణుగోపాల్ ఎం.ఎస్.సి., ఎం.ఫిల్, ఎం.ఎ.(జర్నలిజం మాస్ కమ్యూనికేషన్) చదివారు. తొలుత ఫిజిక్స్ పార్ట్‌టైం లెక్చరర్‌గా రెండేళ్ళు ఉద్యోగం చేసి 1988లో స్టాఫ్ సెలక్షన్ కమిషన్

"మనసు దిటం సేసుకో...."

మళ్ళలో సంటి పిల్లల్లాంటి మొక్కలు మాడిపోతున్నా...
నీళ్ళ సుక్కలు లేక అల్లాడిపోతున్నా...
కాళ్ళ కింద భూమి కదలిపోతున్నా...
ఎన్నైముకని ఎక్కుబెట్టిన వింటిబద్ద సెయ్యాలగానీ
ఆకాశంలోని మబ్బుల్ని తెచ్చి కళ్ళల్ల కాపరం బెట్టించికూడదురా
మడిసెక్కల మీద సావుల మొక్కలు మొలిపించకురా కొడుకా...
ఎన్నలా కరిగిపోకు, కన్నీరై కడతేరిపోకు
తెగిపోయింది కరెంటు తివ్వే అనుకోని తెంపరించికు
కన్నపేగుని తలుసుకోరా నాయనా..
పొద్దు తూరకముందు పొలంకెళ్ళిన పెద్ద కొడుకు
వుద్ధ భూమికెళ్ళిన అభిమన్యుడైపోతాడని ఎలాగనుకోమంతావు?
ఎక్కడ సూసినా పరామర్శలు, సానుభూతి మాటలు
ఎవులు పేపరు సదివినా "ఏడుపు మొరలు" "సావుకబుర్లు"
పల్లెబాట పొడవునా ఫారం కోడి దుమ్ముల్లాగ
పొర్లాడుతున్నాయిరా నాయినా...
తలుసుకుంతే గుండెలవిసిపోతున్నాయిరా కొడుకా...
ఎటుకాసి సూసినా కమ్ముకొస్తుంది నల్లగ పొగో... దుఃఖమో...?
ఒరే నాయనా... నువ్వు గాని మనసొగ్గేసినావా...
యీ పెపంచికం నాశనమైపోద్దిరా కొడుకా...
నీగ్గాక యింకెవలికి తెలుసు "మన్ను బెడ్డల్ని అన్నం ముద్దలు సేసే మంత్రం"?



కొడుకా సల్లగ సందమామలాగ నువ్వుండాల
నీ ముఖాన పుచ్చపువ్వులాంటి నవ్వుండాల
"కసింత మనసు దిటం సేసుకోరా" నాయినా...

- చింతా అప్పలనాయుడు

ద్వారా ఆకాశవాణికి ఎంపికయ్యారు. తర్వాత యు.పి.ఎస్.సి. ద్వారా ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్‌గా ఎంపికై పనాజి (గోవాలో), విజయవాడ, అనంతపురం కేంద్రంలో పనిచేసి ఇటీవలే విశాఖపట్నం కేంద్రానికి బదిలీ అయి తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తన అన్నగారు నాగభూషణం రచయిత కావడంతో నాగసూరికి చిన్నతనం నుండే పుస్తక పఠనం పట్ల అభిరుచి పెంపొందింది. పదవ ఏటనే 'ఆంధ్రపత్రిక'లో (1978లో) తొలి కవిత ప్రచురింపబడటం ద్వారా ఆయన సాహిత్యరంగంలో కాలుమోపారు. వేణుగోపాల్ పలు పత్రికలలో కవితలు, వ్యాసాలు రాసి పాఠకుల్ని అలరించారు. జర్నలిజం పట్ల గల మక్కువతో ఒకటి అరా కాకుండా అనేక ప్రక్రియలలో కూడా ప్రవేశాన్ని, ప్రావీణ్యతను పెంపొందించుకుంటూ రచయితగా ముందుకు సాగుతున్నారు. సమాజానికి ప్రయోజనం కలిగించే సైన్స్ ఉపయోగాన్ని పాఠకులకు అందించి తద్వారా చైతన్యం కలిగించాలనే సదుద్దేశంతోనే 1991 నుండి సైన్స్ సాహిత్యం ఎక్కువగా రాస్తున్నారు.

గ్రంథాలు-శీర్షికల నిర్వహణ :

సైన్స్ వ్యాసానికి సాహిత్యపు జిలుగులు కల్పిస్తూ సాధారణ విషయాల నుండి అసాధారణ అంశాలను ఎన్నో వ్యాసాలుగా రాశారు. సైన్స్‌ను పాపులర్‌గావించే లక్ష్యంతో ఉద్యమ స్థాయిలో రచనలు చేస్తున్న ఈ తరం ఏకైక పాపులర్ సైన్స్ రచయితగా ప్రసిద్ధికెక్కారు. తెలుగులో పర్యావరణం, ప్రకృతి పరిరక్షణ విభాగంలో సమర్థంగా, సమగ్రంగా వెలువడిన తొలి వైజ్ఞానిక వ్యాస సంపుటి 'ప్రకృతి-వికృతి'. టెలివిజన్ ఛానళ్ళపై వ్యంగ్య వైజ్ఞానిక, విమర్శనా దృక్పథంతో వెలువడ్డ తొలి తెలుగు వ్యాససంపుటి "టీవీ ముచ్చట్లు" (ఇంకా ఈ శీర్షికను ఒక దినపత్రికలో నిర్వహిస్తూ వున్నారు.) అందర్నీ చదివించి ఆలోచింప చేశాయి. ఒక నిర్దిష్టమైన సామాజిక నిబద్ధతతో వెలువరించిన 'సైన్స్‌వాచ్', సుప్రసిద్ధ పాత్రికేయులు 'నార్ల' బహుముఖ ప్రతిభను ఆవిష్కరించిన 'నార్లబాట', సైన్స్ ధ్రువతారలు, సైన్స్ వైతాళికులు, సైన్స్ వీక్షణం, సైన్స్ క్యాలెండర్, మూఢనమ్మకాలు-సైన్స్, 'భారత వైజ్ఞానిక వైతాళికులు', వంటి గ్రంథాలు నాగసూరి వెలువరించారు. తెలుగు పాఠకలోకంలో వైజ్ఞానిక దృక్పథాన్ని కలిగించి వారిని చైతన్యవంతుల్ని చేయటంలో రచయితగా తన వంతు బాధ్యతను నిర్వర్తించగలిగారు. కాగా 'సైన్స్ వైతాళికులు' గ్రంథాన్ని ఇటీవల బి.ఇడి. ఫిజికల్ సైన్స్‌లో రిఫరెన్స్‌బుక్‌గా చేర్చుకోవడాన్ని బట్టి 'నాగసూరి' సైన్స్ రచనలకున్న విశిష్టత, ప్రత్యేకత ఇట్టే మనకు అర్థమవుతుంది.

విజయవాడ ఆకాశవాణిలో పని చేస్తూ 1996లో నాగసూరి నూతన సహస్రాబ్ది నేపథ్యంలో నిర్వహించిన శతవసంత సాహితీ మంజీరాలు వంటి కార్యక్రమాలు బహుళ ప్రజాదరణ' పొందాయి. అలాగే వీరు నిర్వహించిన 'యుగసంధ్య' సైన్స్ ధారావాహికను అన్ని ఆకాశవాణి కేంద్రాలు ప్రసారం చేశాయి. 1995లో న్యూఢిల్లీ ఆకాశవాణి ద్వారా రేడియోస్కోప్ అనే నేషనల్ సైన్స్ మ్యాగజైన్‌ను జాతీయ స్థాయిలో (ఆంగ్లంలో) రూపొందించిన సృజనశీలి వేణుగోపాల్.

'వెలుతురు, చినుకులు' కథల సంకలనం, శతవసంత సాహితీ మంజీరాలు, 20వ శతాబ్దంలో తెలుగు పత్రికారంగం పోకడలపై విహంగ వీక్షణం చేయాలనే సెమినార్ పత్రాలతో 'ఎడిటర్లు ఏమంటున్నారు' వంటి గ్రంథాలకు (పొత్తూరి, ప్రయాగ వేదవతి సహ సంపాదకత్వంలో) సంపాదకత్వం వహించారు. పలు పత్రికలలో వివిధ అంశాలపై 30కి పైగా శీర్షికలను, మూడువేల వరకూ వ్యాసాలను రాశారు. ప్రస్తుతం సైన్స్ స్కోప్, టీవీక్షణం, శాస్త్రవేత్తలు, నవతరానికి నార్ల శీర్షికలను నిర్వహిస్తున్నారు. తెలుగు సాహిత్య రంగంలోని ప్రముఖ సాహితీకారులను ఈ తరానికి పరిచయం చేయడంతో పాటు, ఆ రచనలకున్న విశిష్టతను, ప్రత్యేకతను విశ్లేషణాత్మకంగా వివరిస్తున్నారు. అంతేకాక ఇటీవల వెలువడుతున్న పుస్తకాలపై 'పుస్తక సమీక్షలు' నిర్వహిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందింప చేస్తున్నారు. ఎందరో యువకవులకు, రచయితలకు, కళాకారులకు తాను నిర్వహించే కార్యక్రమాలలో అవకాశమిస్తూ ప్రోత్సహిస్తున్న నాగసూరి తెలుగు సాహిత్య రంగానికి చేస్తున్న సేవను గుర్తించి ఇటీవల 'డాక్టర్ రాజారామ్ సాహిత్య పురస్కారం'తో గుంటూరులో ఘనంగా సత్కరించారు. ప్రతి పురుషుని వెనుక ఒక స్త్రీ హస్తం వుంటుందన్న నానుడిని నిజం చేస్తూ తన శ్రీమతి హంసవర్ధిని ప్రోత్సాహంతో సాహిత్యరంగంలో ముందుకు సాగుతున్న నాగసూరి వేణుగోపాల్ ప్రజల్ని జాగృతపరచి మరిన్ని రచనలను అందిస్తూ రచయితగా తెలుగు సాహిత్యరంగంలో సుప్రసిద్ధులుగా ప్రజల మనస్సులలో చిరస్థాయిగా నిల్చిపోగలరని ఆశిద్దాం.

"బట్టర్" లేని "బట్టర్ మిల్క్" లాగా "పీస్" ఉందని "వార్" ఈ బుష్షు!
(అమెరికా నుంచి ఇ-మెయిల్ ద్వారాఅందిన గ్రాఫిక్)

పీస్; వార్ ఇంగ్లీషు అక్షరాలతో రూపొందిన బుష్ బొమ్మ

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

క్యాసెట్‌లో చెప్పినట్లు ఆస్థి నాకొస్తుందా?

నా వయస్సు 16 సంవత్సరాలు. మా అమ్మ సొంత అక్కకు ముస్లిం అబ్బాయితో ప్రేమ వివాహం జరిగింది. మా పెద్దమ్మకు సంతానం లేదు. నేను రెండు సంవత్సరాల నుంచి మా పెద్దమ్మ దగ్గరే పెరిగాను. నేను పది సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు నా కన్నతల్లి కువైట్ వెళ్ళింది. అప్పుడు నేను మా పెద్దమ్మ దగ్గర వున్నాను. అప్పుడు మా పెద్దమ్మ క్యాసెట్‌లో ఆమెకు వున్న ఆస్తి వివరాల గురించి తెలియజేసింది. ఆ ఆస్తిని నాకు ఇస్తానని కువైట్‌లోవున్న మా అమ్మకు క్యాసెట్ ద్వారా తెలియజేసింది. కొద్ది కాలానికి కువైట్‌నుంచి మా అమ్మ రాగానే నన్ను ముస్లిం మతంలో చేర్పించమని మా పెద్దమ్మ అడిగింది. దానికి మా అమ్మ ఒప్పుకోలేదు. మా పెద్దమ్మ దగ్గర నుంచి నన్ను మా అమ్మ తీసుకువచ్చేసింది. నేను వచ్చిన కొద్దికాలానికే మా అమ్మ మరణించింది. ఆమె మాట్లాడిన క్యాసెట్ నా దగ్గరే వుంది. ఆమె ఆస్తి హిందూపేరుతోనే వుంది. ఆమెకు ఇద్దరు చెల్లెళ్ళు. వారి ఇద్దరిలో చివరిది మా అమ్మ. ముగ్గురు అన్నలు వున్నారు. పెంచి పోషించిన నాకు ఆస్తి చెందుతుందా? చెల్లెళ్ళకు చెందుతుందా, అన్నలకు చెందుతుందా? నాకు చెందినట్లయితే న్యాయవాదిని కలిసి కోర్టులోదాఖలు వేయవచ్చా? ప్రస్తుతం నా వయస్సు 16 సంవత్సరాలు. దయ చేసి ఈ సమస్యకు పరిష్కారం తెలపగలరు.

- పి.శివశంకర్, రాయచోటి

మీరు మీ పెద్దమ్మ వద్ద పెరిగినంత మాత్రాన ఆ ఆస్థిపై మీకు ఎటువంటి హక్కు రాదు. మీ పెద్దమ్మకు, ఆమె భర్తకు మాత్రమే చెందుతుంది. క్యాసెట్‌లో ఆస్తి ఇస్తానన్నది కాని మీకు 'విల్లు' రాయలేదు కదా. ఆమె బ్రతికున్నంతకాలం ఆమెదే. ఆస్థి ఆమె ఎవరి పేరున రాస్తే ఆ ఆస్తి వారికే చెందుతుంది. మీ ఇంకో పెద్దమ్మకు, వారి అన్నయ్యలకు ఎటువంటి హక్కూ ఉండదు.

ఐస్‌ఫ్యాక్టరీ-వాటాలు-హక్కులు

మా నాన్న గారు ఐస్‌ఫ్యాక్టరీలో 1982 నుంచి ఇప్పటివరకు గుమాస్తాగా ప్రైవేట్ జాబ్ చేస్తున్నారు. ఈ అనుభవంతోనే 1997 సంవత్సరంలో మా పెద్దనాన్నగారితో పాటు మిగతా ముగ్గురు స్నేహితులను కలుపుకొని మొత్తం అయిదుగురు వాటాదారులుగా 10 లక్షల పెట్టుబడులతో ఐస్ ప్లాంటుని స్థాపించారు. (వాటాలు 3+2+2+2+1=10) ఇందులో మా నాన్నగారి వాటా 2 లక్షలు. ఈ రెండు లక్షలకి మా నాన్నగారు మరో 2 లక్షల వరకు వడ్డీ కూడా కట్టారు. అప్పుడు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మా ఇండస్ట్రీకి భారీగా లోనుతో పాటు సబ్సిడీ కూడా ఇచ్చింది. అందరూ తమ తమ వృత్తుల్లో ఉన్న కారణంగా మా పెద్దనాన్నగారే మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ అయిదుగురు వాటాదారులలో ఒకరు ప్రైవేట్ చిట్‌ఫండ్ నిర్వహిస్తూ అదీ నష్టాల వలన ఆయన మరణించారు. వాళ్ళ కుటుంబ సభ్యులు భయపడి ఎటో పారిపోయారు. మా పెద్దనాన్న అతను చనిపోతాడని ఊహించి ముందుగానే ఆయనను మాయమాటలతో మభ్యపెట్టి అతని మూడు లక్షల వాటాని చేజిక్కించుకున్నాడు. అలాగే మరో వాటాదారుడి ఒక లక్ష వాటాని కూడా సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు ఈయన ఈ ఇండస్ట్రీకి మొత్తం 60శాతం వాటాకి అర్హుడైనాడు. ఈయన సొంత వాటాతనం రెండు లక్షలు ఇప్పుడు మొత్తం ఆరు లక్షల (2+3+1)కి వాటాదారుడైనాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎటువంటి లాభనష్టాల లెక్కలు ఏమీ మాకు తెలియజేయలేదు. ఎప్పుడు అడిగినా నష్టంలో ఉన్నదని తెలుపుతున్నాడు. ఏవో తన సొంత ఖర్చుల లెక్కలు కూడా ఇండస్ట్రీ లెక్కల్లో చూపించి నష్టాలు చూపించుచున్నాడు. కానీ ఆ ఇండస్ట్రీ పూర్తి లాభాలతోనే రన్ అవుతోంది. ఇండస్ట్రీ స్థలం విలువ కూడా అయిదు లక్షల నుంచి 30 లక్షల వరకు పెరిగింది. లోను ఇచ్చిన బ్యాంకుకు ఏడు సంవత్సరాల వరకు పూర్తి హక్కు ఉంటుంది కాబట్టి మేము ఎటువంటి చర్యా తీసుకోలేకపోయాము. ఇప్పుడు లోను కూడా పూర్తిగా చెల్లిపోయినది. ఇప్పుడు మా పెదనాన్న దురాశగా ఆలోచిస్తూ మిగతా ఇద్దరి వాటా పెట్టుబడులను (2 లక్షలు, 2లక్షలు) తిరిగి ఇచ్చేస్తానని చెప్తున్నాడు. వాళ్ళ కుమారులను ఈ వాటాదారుల స్థానంలో చేర్చి పెరుగుతున్న స్థలం విలువలో మరియు ఇండస్ట్రీ ద్వారా వచ్చు లాభాలను తన ఆస్తిగా మలుచుకోవాలని పథకం వేసి న్యాయవాదిని సంప్రదిస్తున్నాడు. ఒకవేళ మేము కోర్టును ఆశ్రయిస్తే అది ఎప్పటికి మాకు న్యాయం జరుగుతుందో తెలియట్లేదు. సార్, మేము అతను చెప్పున్నట్లు తిరిగి మా పెట్టుబడులను తీసుకోవాలో లేక చట్టరీత్యా గాని మరే ఇతరవిధంగా కాని అతని మీద ఎలాంటి యాక్షన్ తీసుకొని మా ఇండస్ట్రీని చేజిక్కించుకోవాలో అతి తొందరలో తెలియజేయగలరని మనవి. నోట్ : స్థలం డాక్యుమెంటులో, వాటాదారుల డీడ్ డాక్యుమెంట్స్‌లో మా నాన్నగారి పేర్లు, సంతకాలు వున్నాయి.

- జి.సురేష్ కుమార్, విజయవాడ.

మీ పెదనాన్నగారు ఉద్దేశపూర్వకంగా లెక్కలు చూపించకుండా మిగతా భాగస్వాములను మోసం చేయాలనే ఉద్దేశంతో ఉన్నట్లుగా అనిపిస్తుంది. మీ నాన్నగారు కోర్టుకు వెళ్ళి గత సంవత్సరాల మొత్తం లెక్కలు లాభనష్టాలతో యుక్తంగా చూపించమని, లాభాల్లో తన వాటాను తనకివ్వమని దావా వేయాల్సి ఉంటుంది. అన్ని కాగితాల్లో మీ నాన్నగారి పేరు ఉంది కావున మీకు తప్పకుండా న్యాయం జరుగుతుంది. కాకపోతే దావా వేళకే సమయం పడుతుంది. అప్పటివరకు ఓపిక పట్టాల్సి ఉంటుంది.

చక్కెర పొంగలి

కావలసిన వస్తువులు:

బియ్యం	:	రెండు కప్పులు
పెసరపప్పు	:	ఒక కప్పు
పంచదార	:	ఒక కప్పు
పాలు	:	అర లీటరు
నెయ్యి	:	పావు కిలో
బాదం పప్పు	:	50 గ్రాములు
జీడిపప్పు	:	50 గ్రాములు
కిస్‌మిస్	:	50 గ్రాములు
పచ్చ కర్పూరం	:	కొంచెం
కుంకుమ పువ్వు	:	కొంచెం
యాలకులు	:	పది

తయారుచేసే పద్ధతి:

పొట్టు తీసిన పెసర పప్పును దోరగా వేయించాలి. కడిగిన బియ్యం, వేయించిన పెసరపప్పు, పాలు పోసి ఉడకడానికి సరిపడా నీళ్ళుపోసి అన్నంలా ఉడికించాలి. వార్చడానికి వీలుకాదు కనుక అత్తెసరులా వండుకోవాలి. జీడిపప్పు, కిస్‌మిస్ వేయించి ఉంచుకోవాలి. బాదంపప్పు నానవేసి పొట్టు తియ్యాలి. సన్నగా ముక్కలు చేసుకోవాలి. అన్నం ఉడికిన తరువాత పంచదార, నెయ్యి వేసి బాగా కలియబెట్టాలి. అన్నీ కలిసి బాగా ఉడుకుతాయి. ఉడుకుతూ ఉడుకుతూ ఉండగా జీడిపప్పు, కిస్‌మిస్, బాదంపప్పు, యాలకుల పొడి, పచ్చ కర్పూరం, పాలల్లో నానబెట్టిన కుంకుమపువ్వు వేసి మూత పెట్టాలి. వేడి వేడిగా తింటే చాలా బాగుంటుంది.

అరటి కాయలు

కావలసిన వస్తువులు:

మైదాపిండి	:	ఒక కిలో
పాలు	:	అర లీటరు
పంచదార	:	ఒక కిలో
నూనె	:	ఒక కిలో
డాల్డా	:	పావు కిలో
ఏలకులు	:	పది

తయారుచేసే విధానం:

మైదా పిండిని శుభ్రంగా జల్లించుకోవాలి. డాల్డా వేడి చేసి ఉంచుకోవాలి. పాలు కూడా వేడి చేసి పెట్టుకోవాలి. మైదాపిండిలో డాల్డా, పాలు పోసి గట్టిగా పూరీ పిండి కన్న గట్టిగా కలుపుకోవాలి. ఈ పిండిని చిన్న చిన్న ఉండలు చేసి ఉంచుకోవాలి. ఒక్కొక్క ముద్దను పల్చగా పూరీలాగా వత్తుకోవాలి. ఆ పూరీని చాకుతో కాని, బ్లేడుతోగాని చివర్లు తెగకుండా పొడవుగా కట్ చేసుకోవాలి. తరువాత చివర్లు రెండు పక్కలా గుండ్రంగా చుట్టాలి. ఇది అరటికాయ ఆకారంలో వస్తుంది. ఇలాగే అన్నీ చేసుకోవాలి. పంచదార తీగపాకం పట్టి పక్కన పెట్టుకోవాలి. పొయ్యిమీద బాండీలో నూనె పోసి కాగనివ్వాలి. నూనె కాగిన తరువాత ఇవి నాలుగైదు చొప్పున వేయాలి. దోరగా వేగాక తీగ పాకంలో వేయాలి. పాకంలోని అరటి కాయలు తీసి పక్కన పళ్ళెంలో ఆరబెట్టుకోవాలి. ఇవి పది రోజులు నిల్వ ఉంటాయి.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలం స్నేహం చెయ్యాలని వుందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్ కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్ ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే.

మరి మా అడ్రస్: కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేరు : బి.సందీప్ కుమార్
వయసు : 16 సం॥
చదువు : 10వ తరగతి
హాబీలు : ప్రజాశక్తి చదవడం, పాటలు పాడడం, చెస్, క్రికెట్ ఆడడం
చిరునామా:
బి.సందీప్ కుమార్,
సన్నాఫ్ లక్ష్మయ్య,
మేకవనంపల్లి, మోమిన్‌పేట్,
రంగారెడ్డి జిల్లా

పేరు : మొదుగు రవి
వయసు : 15 సం॥
చదువు : 10వ తరగతి
హాబీలు : ప్రజాశక్తి చదవడం, మిమిక్రీ చేయడం, వాలీబాల్ ఆడటం
లక్ష్యం : పోలీస్ కావడం
చిరునామా:
మొదుగు రవి,
సన్నాఫ్ చిన్ననరసింహ,
పాలడు, వైరా, ఖమ్మం జిల్లా

పేరు : మఠం అవినాష్
వయసు : 13 సం॥
చదువు : 9వ తరగతి
హాబీలు : ప్రజాశక్తి చదవడం, క్రికెట్ ఆడడం
చిరునామా:
ఎం.అవినాష్,
సన్నాఫ్ ఎం.శివశంకర్,
జె.పి.కాలనీ, రోడ్డు నెం.4,
ఇంటినెం.8-36, పటాన్‌చెరు,
మెదక్ జిల్లా

పేరు : కె.మోహన్ దివ్య
వయసు : 11 సం॥
చదువు : 6వ తరగతి
హాబీలు : డ్రాయింగ్ వేయడం
చిరునామా:
కె.మోహన్ దివ్య,
డాటరాఫ్ కె.జగదీశ్వరరావు,
గ్రౌండ్‌ఫ్లోర్ నెం.5, నందిని
అపార్ట్‌మెంట్, 4వ టౌన్ పోలీస్
స్టేషన్ దగ్గర, విశాఖపట్నం.

పేరు : యు.తేజ
వయసు : 5 సం॥
చదువు : 2వ తరగతి
హాబీలు : డాన్స్ చేయడం, డ్రాయింగ్ వేయటం
లక్ష్యం : డాక్టర్ కావడం
చిరునామా:
యు.తేజ, డాటరాఫ్ యు.శశిధర్,
కర్మాన్‌ఘాట్, ఆర్.టి.సి.కాలనీ,
హైదరాబాద్.

పేరు : డి.అక్షయ్ కుమార్
వయసు : 9 సం॥
చదువు : 4వ తరగతి
హాబీలు : డ్రాయింగ్ వేయడం, బొమ్మలు తయారు చేయడం, పండుగలకు సంప్రదాయ బద్ధంగా వస్తువులు అలంకరించడం.
చిరునామా:
డి.అక్షయ్ కుమార్,
సన్నాఫ్ విజయకుమార్,
తుకారాంగేట్, సికింద్రాబాద్

పేరు : సోమేపల్లి దివ్య
వయసు : 9 సం॥
చదువు : 4వ తరగతి
హాబీలు : బొమ్మలు గీయడం, బాల నేస్తాలు, చిన్నారి పేజీలు చదవడం
చిరునామా:
సోమేపల్లి దివ్య, డాటరాఫ్
సోమేపల్లి నారాయణ, వేంపాడు
ముండ్లమూరు మండలం,
ప్రకాశం జిల్లా

పేరు : కూనిశెట్టి అఖిల్ కుమార్
వయసు : 9 సం॥
చదువు : 5వ తరగతి
హాబీలు : క్రికెట్ ఆడటం, టీవీ చూడటం
లక్ష్యం : ఇంజనీర్ కావాలని ఆకాంక్ష
చిరునామా:
కూనిశెట్టి అఖిల్ కుమార్, సన్నాఫ్
కూనిశెట్టి శ్రీనివాసరావు,
కాకమాను వారివీధి, డోర్
నెం.7-9-16, నరసరావుపేట.